నవతెలంగాణ
సమగ్ర తెలుగు దినపత్రిక
మెదక్ 1
గురువారం | 08 ఫిబ్రవరి 2024 | www.navatelangana.com

మాదారంలో రూ.15 లక్షలతో సీసీరోడ్లు



నవతెలంగాణ-జిన్నారం

మండల పరిధిలోని మాదారం గ్రామ పరిధిలో ఎన్ఆర్ఈజీఎస్ పనుల్లో భాగంగా మాజీ సర్పంచ్ సరితా సురేందర్ గౌడ్, స్పెషల్ ఆఫీసర్ మల్లేశం, సెక్రటరీ నవీన్ కుమార్ స్థానిక గ్రామస్తుల బృందం కొరురపల్లి బస్తీ, లింగమయ్య గుడి ప్రాంతాలను బుధవారం పరిశీలించారు. ఈ సందర్భంగా గ్రామానికి మంజూరైన రూ.15 లక్షలతో సీసీరోడ్లు, ఇటు కోరుపల్లి బస్తీ, అటు లింగమయ్య గుడి దగ్గర నిర్మించాలని తీర్మానించారు. గ్రామస్తులు ప్రత్యేకంగా ఏర్పాటు చేసిన సమావేశంలో మాజీ సర్పంచ్ సరిత సురేందర్ గౌడ్ మాట్లాడుతూ.. గ్రామ అభివృద్ధికి ప్రతి ఒక్కరూ సమిష్టి కృషితో ముందుకు సాగాలని కోరారు. ఈ కార్యక్రమంలో మాదారం గ్రామ బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షుడు గణేష్, బల్బీర్ సింగ్, గ్రామస్తులు పాల్గొన్నారు.

శారీరక, మానసిక వికాసానికి క్రీడలు దోహదం



నవతెలంగాణ-నారాయణఖేడ్‌రూరల్

క్రీడలు శారీరక, మానసిక వికాసానికి దోహదం చేస్తాయని ఎమ్మెల్యే సంజీవరెడ్డి అన్నారు. బంజరా సేవాలాల్ సంఘం రాష్ట్ర అధ్యక్షులు కర్ర రమేష్ చౌహన్ ఆధ్వర్యంలో నారాయణఖేడ్ తహాశీల్ గ్రౌండ్‌లో సేవాలాల్ జయంతి 285వ వేడుకల సందర్భంగా బుధవారం క్రికెట్ టోర్నమెంట్‌ను ఎమ్మెల్యే ప్రారంభించారు. సందర్భంగా వారు మాట్లాడుతూ.. ఆరోగ్యవంతమైన నారాయణఖేడ్ కావాలని పిలుపునిచ్చారు. ప్రతి ఒక్కరూ తమ ఆరోగ్యం పట్ల ప్రత్యేక శ్రద్ధ చూపాలన్నారు. క్రికెట్ పోటీల్లో పాల్గొంటున్న క్రీడాకారులతో పరిచయం చేసుకున్నారు. ఈ కార్యక్రమంలో డిఎస్పి వెంకటరెడ్డి, డీసీసీ ప్రధాన కార్యదర్శి చంద్రశేఖర్ రెడ్డి, పట్లోల సుధాకర్ రెడ్డి, నాయకులు భోజురెడ్డి లక్ష్మణ్ నాయక్ బంజరా సేవాలాల్ సంఘ రాష్ట్ర అధ్యక్షులు కర్ర రమేష్ చౌహన్ తదితరులు పాల్గొన్నారు.



విద్యారంగానికి అధిక నిధుల కోసం 'అసెంబ్లీ'లో ప్రస్తావించాలి

నవతెలంగాణ-జహీరాబాద్

విద్యారంగానికి అధిక నిధులు కేటాయించేలా రాష్ట్ర బడ్జెట్ సమావేశాల్లో స్థానిక ఎమ్మెల్యే ప్రస్తావించాలని కోరుతూ ఎస్ఎఫ్ఐ ఆధ్వర్యంలో ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయం ఎదుట బుధవారం నిరసన తెలిపారు. ఈ సందర్భంగా ఎస్ఎఫ్ఐ జిల్లా సహాయ కార్యదర్శి రాజేష్ మాట్లాడుతూ.. కొటారి కమిషన్ ప్రకారం విద్యారంగానికి 30శాతం నిధులు కేటాయించాలని ఉన్నప్పటికీ.. రాష్ట్ర ప్రభుత్వాలు విద్యారంగాన్ని గాలికొదిలేశాయన్నారు. విద్యార్థులకు కనీసం స్కాలర్షిప్స్, ఫీజు రియంబర్స్మెంట్ ఇచ్చే పరిస్థితి లేదన్నారు. కాబట్టి రేపటి నుంచి జరిగే బడ్జెట్ సమావేశాల్లో విద్యారంగానికి అధిక నిధులు కేటాయించే విధంగా ప్రస్తావించాలని ఎమ్మెల్యేకు విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో నాయకులు విష్ణువర్ధన్ రాఘవేందర్ పృధ్వీ రాహుల్ విద్యార్థులు ఉన్నారు



విద్యుత్ మీటర్ రీడింగ్ కార్మికుల ధర్నా

నవతెలంగాణ-సంగారెడ్డి

సంగారెడ్డి జిల్లా కేంద్రంలోని విద్యుత్ శాఖ కార్యాలయం ఎదుట విద్యుత్ మీటర్ రీడింగ్ అసోసియేషన్ ఆధ్వర్యంలో బుధవారం ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా అధ్యక్ష కార్యదర్శులు వడ్ల బ్రహ్మం, కాకి సంగమేశ్వర్ మాట్లాడుతూ.. గత 20ఏండ్లుగా అతి తక్కువ జీతానికి మీటర్ రీడింగ్ చేస్తున్నామన్నారు. కరోనా సమయంలో ప్రాణాలను పణంగా పెట్టి బిల్లింగ్ చేశామన్నారు. ఎస్ఏఎస్‌పే యాప్ ద్వారా తమ సొంత మొబైల్‌లో రీడింగ్ తీయడంతో ఫోన్ హ్యాంగ్ అవుతున్నదన్నారు. గృహజ్యోతి కోసం రేషన్‌కార్డు నెంబర్, ఆధార్ కార్డు నెంబర్, మొబైల్ నెంబర్ ఎస్‌బిఎం మిషన్లో యాడ్ చేయడంతో విపరీతంగా పని భారం పెరిగిందని ఆవేదన వ్యక్తం చేశారు. 30 రోజుల పని దినాలు కల్పించాలని, కనీస వేతనం ఇవ్వాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో రాములు, రత్నయ్య, భరద్వాజ్, శ్యాంప్రసాద్, చంద్రయ్య, సోహెబ్ తదితరులు పాల్గొన్నారు.



విద్యార్థులకు పరీక్ష ప్యాడ్ల పంపిణీ

నవతెలంగాణ-జిన్నారం

మండల కేంద్రమైన జిన్నారంలో గల గిరిజన గురుకుల బాలుర పాఠశాల కళాశాల విద్యార్థులకు పరీక్షా ప్యాడ్‌లను అందజేశారు. పటాన్చెరు ఎమ్మెల్యే మహిపాల్‌రెడ్డి సౌజన్యంతో అందజేసిన పరీక్ష ప్యాడ్లు, స్టడీ మెటీరియల్‌ను ప్రిన్సిపల్ మధుసూదన్ రెడ్డి బృందం బుధవారం పంపిణీ చేసింది.

గృహజ్యోతి కోసం దరఖాస్తులు అందజేయాలి

నవతెలంగాణ-న్యాల్‌కల్

గృహజ్యోతి పథకం లబ్ధికోసం విద్యుత్ మీటర్ కలిగి ఉన్నవారు, అద్దెకు ఉన్నవారు తెల్లరేషన్‌కార్డ్, ఆధార్‌కార్డ్‌ను ప్రజాపాలన దరఖాస్తుతోపాటు విద్యుత్ సిబ్బందికి ఈనెల 15లోపు అందజేయాలని ఏఈ అర్జున్ తెలిపారు. ఇవ్వని యెడల ఈ పథకానికి అనర్హులవుతారని.. ప్రజలు గమనించాలని కోరారు.

జిన్నారంలో పారిశుధ్యంపై అవగాహన



నవతెలంగాణ-జిన్నారం

మండల కేంద్రమైన జిన్నారంలో బుధవారం స్థానిక గ్రామపంచాయతీ స్పెషల్ ఆఫీసర్ ఎంపీడీవో రాములు ఆధ్వర్యంలో సెక్రటరీ లక్ష్మీకాంత్ రెడ్డి, స్థానిక నాయకుల బృందం పారిశుధ్యం పై అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ మేరకు వాడవాడలా తిరుగుతూ పరిసరాల పరిశుభ్రత, పారిశుధ్యం అంశాలపై వివరించారు. తడి పొడి చెత్త తదితరులపై కూలంకషంగా గ్రామస్తులతో కలిసి చర్చించారు. ఈ కార్యక్రమంలో స్పెషల్ ఆఫీసర్ ఎంపీడీవో రాములు ,గ్రామ పంచాయతీ కార్యదర్శి లక్ష్మీ కాంత్ రెడ్డి, సంగారెడ్డి జిల్లా బిజెపి ఉపాధ్యక్షులు ప్రతాపరెడ్డి, జిన్నారం మండల యువజన కాంగ్రెస్ అధ్యక్షులు యనగండ్ల నరేందర్ గౌడ్, నాయకులు దోమడుగు రమేష్, పల్నాటి భాస్కర్, ఎర్ర వాలి ప్రవీణ్ తదితరులు పాల్గొన్నారు.

నిరుడి లక్ష్మణ్‌కు ఎన్పీఆర్డీ ఆధ్వర్యంలో నివాళి..

నవతెలంగాణ-నారాయణఖేడ్‌రూరల్

సంజీవరావుపేట్ గ్రామానికి చెందిన నిరుడి లక్ష్మణ్ గుండెపోటుతో మంగళవారం మృతి చెందాడు. కాగా ఎన్పీఆర్డీ జిల్లా అధ్యక్షుడు బస్వరాజు పాటిల్, కోశాధికారి ఇస్మాయిల్, ఖేడ్ అధ్యక్షుడు ప్రకాష్ రావు, సంఘం సభ్యులు అనిత, సుమలత బుధవారం లక్ష్మణ్ మృతదేహానికి నివాళ్లర్పించి.. సంతాపం ప్రకటించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. వికలాంగుల హక్కుల కోసం లక్ష్మణ్ నిరంతరం పోరాటం చేశారని, ఎన్పీఆర్డీ సంగారెడ్డి జిల్లా కమిటి సభ్యులుగా, నారాయణఖేడ్ డివిజన్ ఉపాధ్యక్షులుగా పనిచేశారన్నారు. ఆయన మృతి నారాయణఖేడ్ ప్రాంతంలో వికలాంగుల ఉద్యమానికి తీరని లోటు అన్నారు. లక్ష్మణ్ ఆశయ సాధన కోసం ఎన్పీఆర్డీ కృషి చేస్తుందన్నారు.

సేవాలాల్ జయంతిని సెలవు దినంగా ప్రకటించాలి



నవతెలంగాణ-కల్హేర్

లంబాడీల ఆరాధ్య దైవం సేవాలాల్ మహారాజ్ జయంతిని రాష్ట్ర ప్రభుత్వం సెలవుదినంగా ప్రకటించాలని లంబాడీల ఐక్య వేదిక ఖేడ్ నియోజకవర్గ గిరిజన నాయకులు కేతావత్ లక్ష్మణ్ నాయక్ కోరారు. లేని పక్షంలో రాష్ట్రంలో కలెక్టరేట్, మండల కార్యాలయాన్ని ముట్టడిస్తామని హెచ్చరించారు.

నల్లవల్లిలో బీజేపీ 'పల్లెకు పోదాం అభియాన్'

నవతెలంగాణ-గుమ్మడిదల

బీజేపీ రాష్ట్ర అధ్యక్షులు, కేంద్రమంత్రి కిషన్‌రెడ్డి పిలుపు మేరకు జిల్లా అధ్యక్షురాలు గోదావరి అంజి రెడ్డి ఆదేశాలతో మండలంలోని నల్లవల్లి గ్రామంలో పల్లెకు పోదాం పదండి అభి యాన్ కార్యక్రమాన్ని బుధవారం నిర్వహించారు. గ్రామంలో తిరుగుతూ రైతులను, వ్యవసాయ కులీలను, యువతను, వృద్ధులను తదితరులను కలసి కేంద్ర ప్రభుత్వ సంక్షేమ పథకాల గురించి వివరించారు. ఈ కార్యక్రమంలో చెన్నంశెట్టి ఉదయకుమార్, శక్తి కేంద్ర ఇన్చార్జి రామ్‌రెడ్డి, బూత్ అధ్యక్షులు రాజశేఖర్, మనోజ్, ముత్యాలు గౌడ్ గ్రామ నాయకులు శేఖర్, మన్నే దేవేందర్, ప్రసాద్,శివ తదితరులు పాల్గొన్నారు.

దేశానికే తలమానికం..
అయినా నిర్లక్ష్యం



- ప్రశ్నార్థకంగా గజ్వేల్ సమీకృత మార్కెట్ నిర్వహణ
- ఆదాయం పెంపు మార్గాలపై కానరాని చిత్తశుద్ధి
- కొత్త ప్రభుత్వం చర్యలపైనే అందరి దృష్టి

నవతెలంగాణ-గజ్వేల్

మాజీ సీఎం, గజ్వేల్ శాసనసభ్యులు కేసీఆర్ చొరవ ఫలితంగా దేశానికే రోల్ మోడల్‌గా గజ్వేల్ ఇంటిగ్రేటెడ్ వెజ్ అండ్ నాన్‌వెజ్ మార్కెట్ నిర్మాణమైంది. అత్యాధునిక వసతులతో ఈ మార్కెట్‌ను తీర్చిదిద్ది 2018 డిసెంబర్ 11న కేసీఆర్ ప్రారంభించారు. రూ.22.85 కోట్లతో ఆరు భారీ షెడ్లను గాల్వెలూమ్ రూఫ్‌తో నిర్మించారు. ఈ షెడ్లలో 38 పండ్లు, పువ్వుల స్టాళ్లు ఏర్పాటు చేశారు. అదేవిధంగా కూర గాయల కోసం 150, మటన్, చికెన్, చేపల కోసం 52 స్టాళ్లను నిర్మించారు. మరో 16 వాణిజ్య దుకాణాలు ఏర్పాటు చేశారు. అంతేకాకుండా ఒక సూపర్ మార్కెట్ సైతం నిర్మిం చారు. అక్కడ విక్రయించే వస్తువులెప్పుడూ తాజాగా ఉండే విధంగా కోల్డ్ స్టోరేజీను సైతం ఏర్పాటు చేసే ప్రతిపాదన ఉన్నది.

కొత్త హంగులతో నిర్మాణం..

వేలాదిమంది ఒకేసారి క్రయవిక్రయాలు జరిపే అవకాశం ఉన్నందువల్ల ఎలాంటి శబ్ద కాలుష్యం, కూరగాయలు, ఇతర పదార్థాల నుంచి ఎలాంటి చెడువాసనలు రాకుండా షెడ్లను 35 ఫీట్ల ఎత్తులో నిర్మించారు. అదే విధంగా స్లాబ్ల నిర్మాణాలు 20ఫీట్ల ఎత్తులో చేపట్టారు. ఇంది రా పార్క్‌వైపు మార్కెట్ ప్రధాన ద్వారంఏర్పాటు చేయగా.. మరో రెండు గేట్లను నిర్మించారు. అక్కడి వస్తువులను డంప్ చేసుకోవడానికి ప్రత్యేకంగా ఒక దారిని ఏర్పాటు చేశారు.

దేశంలోనే ఆధునాతన వసతులున్నట్టుగా చెబుతున్న గజ్వేల్ ఇంటిగ్రే టెడ్ మార్కెట్‌కు నెలవారీగా వస్తున్న ఆదాయం అన్ని సక్రమంగా వసూలైతే కేవలం రూ.5లక్షల పైచిలుకు మాత్రమే. ఈ ఆదాయం సక్రమంగా వస్తేనే మార్కెట్ నిర్వాహణ సులభతరంగా ఉంటుంది. కానీ క్షేత్రస్థాయిలో మాత్రం పరిస్థితి అందుకు భిన్నంగా ఉన్నది. ప్రస్తుతం ఇక్కడ 242 స్థాళ్ల ఉన్నాయి. ఇందులో 165మాత్రమే అద్దెపై కొన సాగుతుండగా, 52 ఖాళీగా ఉన్నాయి. మార్కెట్‌లో వచ్చే అద్దెల నుంచి నెలకు కేవలం రూ.3.3 లక్షల ఆదాయం మాత్రమే నమకూరుతున్నది. దాంతో మార్కెట్ నిర్వహణ ఖర్చులు సరిపోక ప్రతినెలా ఈ ఆయానికి రూ.1.50 లక్షల వరకు అదనంగా ఇతర నిధుల నుంచి ఖర్చుచేయాల్సిన దుస్థితి నెలకొంది. దాంతో లోటు బడ్జెట్ ఏర్పడుతోంది. ఈ పరిస్థితిని అధిగమించడానికి ఈ మార్కెట్ కుడి, ఎడమ వైపున అంటే తాత్కాలిక బస్టాండ్ పక్కన గజ్వేల్- ప్రజ్ఞాపూర్ రోడ్డు, చాపల మార్కెట్ గల్లి లో దుకాణాలను నిర్మించుకునే అవకాశముంది. ట్రాఫిక్ సమస్య ఉత్పన్నమవుతుందనే ఒకే ఒక్క కారణంతో అప్పట్లో దుకా ణాల నిర్మాణాన్ని ఉపసంహరణ చేసుకున్నారు. పట్టణంలో కీలకమైన వ్యాపార ప్రాంతంగా ఉన్న ఈ రోడ్లలో ఒక్కో దుకాణం సైజును బట్టి కిరాయి. రూ. 40-60వేలకుపైనే పలుకుతోంది. ముందుబాగంలో ఎలివేషన్ దెబ్బతింటుందనే కారణంగా అక్కడ మినహాయించి రెండు పక్కలా దుకాణాల నిర్మాణానికి అప్పట్లో ప్రతిపాద నలు చేశారు. టీవైఆర్ కాంప్లెక్స్ వైపున ఉన్న దారిలో 24 రెండం తస్తుల దుకాణాలు, గజ్వేల్-ప్ర జ్ఞాపూర్ రోడ్డు వైపున మరో 14 సాధారణ దుకా ణాలు నిర్మించడానికి రూ.1.68కోట్ల అంచనాలతో ప్రతిపాదనలు సిద్ధంచేసి ప్రభుత్వానికి పంపారు. వీటి ద్వారా నెలకు లక్షలకుపైగా ఆదాయం వస్తుందని అందాదా వేశారు. ప్రభుత్వం ఆమోదం రాక ఆ ప్రతిపాదనలు ముందుకుసాగలేదు. మరోవైపు ఈ మార్కె ట్లోనే కూరగాయలు, పూలు, పండ్లు, మాంసం విక్రయాలు సాగాల్సి ఉండగా.. బహిరంగంగా రోడ్లపైనే వ్యాపారాలు సాగటం కూడా మార్కెట్ ఆదాయం దెబ్బతినడానికి మరో కారణంగా చెప్పొచ్చు. కొత్త ప్రభుత్వంలోనైనా ఈ మార్కెట్ పరిపుష్టి సాధిస్తుందన్న ఆశతో స్థానికులు ఉన్నారు.



రియల్టర్ల నుంచి దాసారం గుట్ట స్థలాన్ని కాపాడాలి

నవతెలంగాణ-కొమురవేల్లి

దాసారం గుట్ట స్థలాన్ని రియల్ ఎస్టేట్ వ్యాపారులు కొల్లగొడుతున్నారని.. ఆ స్థలాన్ని మల్లన్న దేవాలయానికి అప్పగించేలా అధికారులు చర్యలు తీసుకోవాలని సీపీఐ(ఎం) మండల కార్యదర్శి శెట్టిపల్లి సత్తిరెడ్డి డిమాండ్ చేశారు. మండల కేంద్రంలో ఉన్న దాసారం గుట్ట స్థలాన్ని కొమురవెల్లి మల్లన్న దేవాలయానికి స్వాధీనం చేసుకోవాలని డిప్యూటీ తహసీల్దార్‌కు సీపీఐ(ఎం) ఆధ్వర్యంలో బుధవారం వినతిపత్రం అందజేశారు. అనంతరం సత్తిరెడ్డి మాట్లాడుతూ.. దాసరం గుట్టకు సంబంధించిన సర్వే నెంబర్ 305 గల స్థలాన్ని కొంతమంది రియల్టర్లు వారి స్వలాభం కోసం క్రయవిక్రయాలు జరుపుతున్నారన్నారు. హైకోర్టులో దాసరం గుట్టకు సంబంధించిన కేసు నడుస్తోందని.. క్రయవిక్రయాలు జరపవద్దని రెవెన్యూ అధికారులకు వివరించారు. ఈ కార్యక్రమంలో పార్టీ జిల్లా కమిటీ సభ్యులు దాసరి ప్రశాంత్, మండల నాయకులు తెలు ఇస్తారి, బక్కెలి బాలకిషన్, తడూరి నరేష్, ఆరుట్ల దయానంద్ భరత్ తదితరులు పాల్గొన్నారు.



దేశవ్యాప్త సమ్మె జయప్రదం చేయాలి

నవతెలంగాణ-జిన్నారం

ఈనెల 16న కార్మిక సంఘాలు, ప్రజల సహకారంతో నిర్వహించతలపెట్టిన దేశవ్యాప్త సమ్మెను జయప్రదం చేయాలని సీఐటీయూ ఆధ్వర్యంలో జిన్నారం మండలం కాజిపల్లి పారిశ్రామిక ప్రాంతంలో గల టీబీడీసీ పరిశ్రమ వద్ద కార్మిక వర్గాలు బుధవారం కరపత్రాలు పంపిణీ చేశాయి. కార్పొరేట్ శక్తులకు అనుకూల విధానాలతో ముందుకు సాగుతున్న కేంద్రం విధానాలను నిరసిస్తూ, ప్రభుత్వం కార్మిక వ్యతిరేక విధానాలను ఎండ గడుతూ నిర్వహిస్తున్న ఈ సమ్మెను విజయవంతం చేయడానికి భారీ ఎత్తున తరలిరావాలని విజ్ఞప్తి చేశాయి.

నులి పురుగుల నిర్మూలన కార్యక్రమాన్ని విజయవంతం చేయాలి



నవతెలంగాణ-సిద్దిపేట్‌కలెక్టరేట్

అన్ని పాఠశాలల్లో త్వరలో చేపట్టబోయే నులి పురుగుల నిర్మూలన దినోత్సవాన్ని విజయవంతం చేయాలని జిల్లా సిద్దిపేట జిల్లా అదనపు కలెక్టర్ గరిమా అగర్వాల్ అన్నారు. కలెక్టరేట్ కాన్ఫరెన్స్‌హాల్‌లో జిల్లా అదనపు కలెక్టర్ అధ్యక్షతన జాతీయ నులిపురుగుల నిర్మూలన కార్యక్రమం పై జిల్లా స్థాయి టాస్క్‌ఫోర్స్ సమావేశాన్ని బుధవారం నిర్వహిం చారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.. ఈనెల 12వ తేదీన జాతీయ నులిపురుగుల నిర్మూలన దినాన్ని(ఎన్‌డిడి) నిర్వహిస్తున్నామని, 19న మాపప్ డె(మొప్ అప్ డే) కార్యక్రమాలను పాఠశాలల్లో నిర్వహిస్తున్నట్టు చెప్పారు. దాంట్లో భాగంగా ఆల్బెండజోల్ మాత్రలు 1-2 ఏండ్ల పిల్లలకు 1/2 టాబ్లెట్, 2-3 ఏండ్ల పిల్లలకు 1 టాబ్లెట్ పొడిచేసి అందించాలని, 3-19 ఏండ్ల పిల్లలకి ఒక టాబ్లెట్ చప్పరించేలా ఇవ్వాలని సూచించారు. వైద్యాధికారులు, మండల విద్యాధికారులు, సమన్వయంతో పనిచేసి అన్ని పాఠశాలల్లో ఈ కార్యక్రమం విజయవంతం చేయాలన్నారు. ఆరోగ్యశాఖ, విద్యాశాఖ, ఉమెన్ అండ్ చైల్డ్ వెల్ఫేర్ శాఖలతోపాటు, అన్ని శాఖల సమన్వయంతో ఈ కార్యక్రమాన్ని దిగ్విజయం చేయాలన్నారు. ప్రయివేటు పాఠశాల యాజమాన్యాలు ముందుగానే వారి తల్లిదండ్రులకు ఈ కార్యక్రమం గురించి తెలియజేసి 100శాతం పిల్లలకు ఆల్బెండజోలు మాత్రలు అందించాలన్నారు. అదేవిధంగా పిల్లలకు చేతుల పరిశుభ్రత పైన, వ్యక్తిగత పరిశుభ్రత పైన అవగాహన కలిగించాలన్నారు. అదేవిధంగా ఈనెల 9వ తేదీన డ్రైడే పాటించాలని, వ్యక్తిగత పరిశుభ్రత పైన అవగాహన కలిగించాలని, ఈనెల 15వ తేదీన జరిగే గ్రామసభలో ఆరోగ్యం, పరిశుభ్రత ,డ్రగ్ అడిక్షన్ వంటి అంశాలపై చర్చించాలని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ కాశీనాథ్, డిఆర్డిఓ జయదేవ్, జిల్లా విద్యాశాఖ అధికారి శ్రీనివాస్ రెడ్డి, బీసీ వెల్ఫేర్ ఆఫీసర్ సరోజ, ప్రోగ్రాం ఆఫీసర్లు డాక్టర్ విజయ రాణి, డాక్టర్ రజిని, డిప్యూటీ డీఎంహెచ్ఓ డాక్టర్ శ్రీనివాస్, డాక్టర్ ప్రభాకర్, డాక్టర్ వినోద్ బాబ్జి, డాక్టర్ సుధీర్ రాజు, డీడబ్ల్యూవో రామ్‌గోపాల్‌రెడ్డి, ప్రైవేట్ పాఠశాలల యాజమాన్య జిల్లా అధ్యక్షులు శ్రీనివాస్‌రెడ్డి, ఇతర శాఖల అధికారులు, స్వచ్ఛంద సంస్థల ప్రతినిధులు పాల్గొన్నారు.

పుల్లూరు బండ జాతర ఘనంగా నిర్వహించాలి

- భక్తులకు అన్ని సౌకర్యాలు కల్పించాలి
- మూడున్నర కోట్లతో అభివృద్ధి చేశాం.. భవిష్యత్‌లో మరింత అభివృద్ధి చేస్తా
- మాజీ మంత్రి, ప్రస్తుత ఎమ్మెల్యే హరీశ్‌రావు



నవతెలంగాణ-సిద్దిపేట్‌రూరల్

రేపటి నుంచి ఈనెల 11 వరకు మూడ్రోజుల పాటు జరిగే పుల్లూరు బండ జాతరకు రావాలని మాజీ మంత్రి, ప్రస్తుత సిద్దిపేట ఎమ్మెల్యే హరీశ్‌రావును హైదరాబాద్‌లోని ఆయన నివాసంలో ఆలయ వంశ పారంపర్య అర్చకులు, గ్రామ నాయకులు బుధవారం కలిసి.. జాతర ఆహ్వాన పత్రికను అందజేశారు. ఈ సందర్భంగా హరీశ్‌రావు మాట్లాడుతూ.. జాతరకు వచ్చే భక్తులకు ఎలాంటి అసౌకర్యం కలుగకుండా అన్ని ఏర్పాట్లు చేయాలని సూచించారు. భక్తులకు 24 గంటలు మంచినీటి వసతి, వైద్య శిబిరాన్ని ఏర్పాటు చేయాలన్నారు. బండపై ఉన్న గుండాల్లో స్నానా లు చేసే భక్తులకు ప్రమాదం జరుగకుండా తగిన రక్షణ ఏర్పాట్లు చేయాలన్నారు. భక్తుల దర్శనం కోసం అవసరమైన క్యూలైన్లు ఇతర సదుపాయాలు కల్పించాలన్నారు. విద్యుత్ సరఫరాలో అంతరాయం కలుగకుండా సంబంధిత శాఖ అధికారులు తగిన చర్యలు తీసుకోవాలని సూచించారు. పుల్లూరు బండ స్వయంభూ లక్ష్మీ నరసింహ స్వామి క్షేత్రం చాలా గొప్పదని ఇక్కడ నరసింహ స్వామి స్వయంగా వెలిశా డన్నారు. ఆ ఆలయాన్ని ఇప్పటికే సుమారు మూడున్నర కోట్లతో అభివృద్ధి చేశామన్నారు. బండపైకి వాహనాలు వెళ్లడం కోసం రూ.35 లక్షలతో సీసీరోడ్డు నిర్మించామని.. 35 లక్షల టీటీడీ నిధులతో దేవాలయాన్ని పునరుద్ధరింపజేశామన్నారు. రూ.10 లక్షలతో దేవాలయం చుట్టూ షెడ్ నిర్మించామన్నారు. బండపై మంచినీటి సమస్య ను శాశ్వతంగా దూరం చేయడం కోసం రూ.80 లక్షలతో మిషన్ భగీరథ పథకంలో భాగంగా 1 లక్ష 20 వేల లీటర్ల సామర్థ్యం కలిగిన మంచి నీటి ట్యాంకు ఏర్పాటు చేశామన్నారు. అదేవిధంగా బండపై కళ్యాణ మండపం, సుడా పార్క్ విద్యుత్ స్థంబాలు ఏర్పాటు చేశామన్నారు. మరో రూ.50 లక్షలు మంజూరు అయ్యాయని ఆ నిధులతో దేవాలయానికి వచ్చేభక్తుల సౌకర్యం కోసం ధర్మశాలలు నిర్మిస్తామన్నారు. భవిష్యత్‌లో మరిన్ని నిధులు కేటాయించి దేవాలయాన్ని మరింత గొప్పగా అభివృద్ధి చేస్తామన్నారు. కాగా జాతరకు భక్తులు పెద్దఎత్తున తరలి రావాలని కోరారు. దేవాలయ వంశ పారంపర్య అర్చకులు కలకుంట్ల రంగాచార్య, పొడిచేటి రామకృష్ణ, మాజీ సర్పంచ్ పల్లె నరేష్ గౌడ్, ఎంపీటీసీ కుంచం లత వెంకట్, ప్రసాద్ రెడ్డి,మల్లేశం, వినయ్ తదితరులు ఉన్నారు.

గీతంలో మొదలైన ప్రమాణ సందడి

- నేటి నుంచి 10 వరకు అలరించనున్న సాంకేతిక, సాంస్కృతిక కార్యక్రమాలు



నవతెలంగాణ-పటాన్‌చెరు

హైదరాబాద్‌లోని గీతం డీమ్డ్ విశ్వవిద్యాలయం ప్రతియేటా నిర్వహించే మూడు రోజుల సాంకేతిక, సాంస్కృతిక (టెక్నో, కల్చరల్ ఫెస్ట్) పండుగ నేటి నుంచి 10 వరకు అలరించనున్నది. ఈ విషయాన్ని స్టూడెంట్ లెఫ్ట్ ప్రతినిధులు బుధవారం విడుదల చేసిన ప్రకటనలో వెల్లడించారు. విద్యార్థులంతా ఎంతో ఆసక్తిగా ఎదురు చూస్తున్న ఈ కార్యక్రమంలో విభిన్నమైన సాంకేతిక, సాంస్కృతిక కార్యక్రమాల మేలు కలయికగా సాగుతుందని, వేలాది మంది విద్యార్థులను ఈ ఫెస్ట్ ఆకర్షించడమే గాక వారిలోని ప్రతిభ, నైపుణ్యం, సాంస్కృతిక వినోదాన్ని ప్రదర్శించే వేదికగా ఉపకరిస్తుందన్నారు. ప్రమాణ-2024 ప్రచారంలో భాగంగా విద్యార్థులు ఫ్లాష్ మోబ్లను నిర్వహించడంతో పాటు పలు కళాశాలలకు ఈ సమాచారాన్ని చేరవేసినట్టు వారు వివరించారు. ఇప్పటికే పలు సాంకేతిక కార్యక్ర మాలు, వర్క్‌షాప్ నిర్వహించామని, పాల్గొన్న విద్యార్థులందరికీ ధ్రువీకరణ పత్రాలను అందజేశామన్నారు. అపోలో ఆస్పత్రుల సామాజిక సేవ (సీఎస్ఆర్) ఉపాధ్యక్షురాలు ఉపాసన కామినేని కొణిదెల ముఖ్య అతిథిగా, విశాఖ ఇండస్ట్రీస్ జాయింట్ మేనేజింగ్ డైరెక్టర్ గడ్డం వంశీకృష్ణ, ప్రారంభ వేడుకలలో ఆత్మీయ అతిథిగా పాల్గొ ని, ప్రమాణ-2024ను లాంఛనంగా ఆరంభిస్తారని తెలిపారు. ఎన్టీటీ డేటా బిజినెస్ సొల్యూషన్స్ ప్రాంతీయ అధినేత సంజీవ్ దేశ్ పాండే రెండో రోజు కార్యక్రమంలో పాల్గొని, ఈ ఫెస్ట్ సందర్భంగా నిర్వ హించిన పోటీలలో ప్రతిభ చాటిన వారికి ప్రశంసా పత్రాలను అందజేస్తారన్నారు. తొలి రోజు నిర్వహించే త్రీవరీ బ్యాండ్ కొనసాగింపుగా రెండో రోజు రామ్ మిర్యాల, సాహితీ చాగంటి తను పాటలతో విద్యార్థులను ఉర్రూతలూగించనున్నట్టు తెలియజేశారు. బ్యాటిల్ ఆఫ్ బ్యాండ్స్, సంప్రదాయ నృత్యాలు, ర్యాంప్ వాక్, కార్నివాల్, ఆటో ఎక్స్పో, విద్యార్థులతో స్కిట్లు, పలు ప్రదర్శనలతో పాటు మనదేశంలోనే పేరొందిన డీజే ప్రాజెక్టు 91, మధ్య స్కాట్లాండ్‌కు చెందిన ప్రపంచ ప్రసిద్ధ డీజే నినా సూర్టే వంటివి ఈ మూడ్రోజుల ఫెస్ట్‌లో జోష్‌ను పెంచునున్నట్టు వివరించారు. గీతం విద్యార్థులతో పాటు జంట నగరాల చుట్టుపక్కల నుంచి, ఇతర రాష్ట్రాల విద్యార్థులు కూడా ఈ ఫెస్ట్‌లో పాల్గొనడానికి ఇప్పటికే పేర్లు నమోదు చేసుకున్నారని, దాదాపు ఇరవైవేల మంది పాల్గొననున్నట్టు స్టూడెంట్ లెఫ్ట్ ప్రతినిధులు తెలియజేశారు.

బీజేపీకి మాజీ మంత్రి బాబూమోహన్ రాజీనామా



నవతెలంగాణ-జోగిపేట

మాజీ మంత్రి బాబూ మోహన్ బీజేపీకి రాజీనామా చేస్తున్నట్టు ప్రకటించారు. హైదరాబాదులోని ప్రెస్‌క్లబ్‌లో బుధవారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన ఈ విషయాన్ని స్పష్టం చేశారు. గత అసెంబ్లీ ఎన్నికల్లో అందోల్ బీజేపీ అభ్యర్థిగా పోటీ చేసి ఓడిపోయారు. అప్పటినుంచి ఇప్పటివరకు పార్టీ అధిష్టానం తనను పట్టించుకోవడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు. పార్టీ రాష్ట్ర అధ్యక్షులు కిషన్‌రెడ్డి తన పట్ల అవలంభిస్తున్న వైఖరితో తాను పార్టీని వీడుతున్నట్టు తెలిపారు. వచ్చే పార్లమెంట్ ఎన్నికల్లో తాను బీజేపీ నుంచి వరంగల్‌లో పోటీచేయాలని అనుకున్నానని, కానీ తనకు పార్టీ టికెట్ ఇచ్చేటట్టు కనిపిస్తే లేదని.. దాంతోనే బీజేపీని వీడుతున్నట్టు చెప్పారు. తన సొంత ప్రాంతం వరంగల్‌లో భవిష్యత్తులో ఎంపీగా పోటీ చేసి ప్రజలకు సేవ చేస్తానన్నారు. ఇన్నేండ్లు పార్టీ కోసం పనిచేసిన తనకు పార్టీలో కానీ, కార్పొరేషన్ పదవులు కానీ ఇవ్వకుండా నిర్లక్ష్యం చేశారన్నారు. ఏ పార్టీలో చేరబోనని స్పష్టం చేశారు.

ఘనంగా యువతరంగ్ ఉత్సవ్-2024

నవతెలంగాణ-జహీరాబాద్

జహీరాబాద్‌లోని ఆచార్య డిగ్రీ కళాశాల ఆధ్వర్యంలో యువతరంగ్ ఉత్సవ్ 2024 కార్యక్రమాన్ని షట్కార్ ఫంక్షన్ హాల్‌లో బుధవారం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా భారతీయ ఫిమేల్ గజల్ సింగర్ డాక్టర్ స్వరూప రాణి హాజరై మాట్లాడుతూ.. యువత ఒక లక్ష్యాన్ని ఏర్పరచుకొని.. ఆ లక్ష్యం కోసం కష్టపడి చదివి ఉన్నత శిఖరాలు అధిరోహించాలన్నారు. అందుకు ఉదాహరణ తన జీవితమే అని అన్నారు. అదేవిధంగా టౌన్ ఎస్ఐ శ్రీకాంత్ మాట్లాడుతూ.. తల్లిదండ్రుల కలలను సాకారం చేయాలని.. సమాజంలో ఉత్తమ పౌరులుగా ఎదగాలన్నారు. మరో ముఖ్య అతిథి శిరీష (బర్రెలక్క) మాట్లాడుతూ.. యువత నిరాశ నిస్పృహలకు లోనుకావొద్దని.. ప్రతీ వ్యక్తిలో ఒక టాలెంట్ ఉంటుందని దానిని వెలికి తీసి సమాజానికి తోడ్పడే పౌరుడిగా ఎదగాలన్నారు. యువత రాజకీయాల్లోకి వచ్చి సమాజాన్ని చైతన్యం చేయాలని అన్నారు. పుడమి జాతీయ అధ్యక్షులు చిలుముల బాల్‌రెడ్డి మాట్లాడుతూ.. తెలంగాణ సాహిత్యం దేశానికి కేంద్ర బిందువు అని.. ప్రాచీన కవి పండితుల జీవితాలు నేటి యువతరానికి ఆదర్శం కావాలన్నారు. అనంతరం సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపల్ డాక్టర్‌హరికుమార్, కరెస్పాండెంట్ మాధవి, డైరెక్టర్లు వెంకట్రాంరెడ్డి, శ్రీనివాస్ రెడ్డి, శ్రీకాంత్ షెట్కర్, అధ్యాపకులు నందుగౌడ్, నవీన, వెంకటేశం, రాంప్రసాద్, నర్సింలు, నిఖిత, రమేష్, దత్తు, శ్వేత, లావణ్య,ఇరిషత్, విజయలక్ష్మి,వైష్ణవి తదితరులు పాల్గొన్నారు



చెట్టును ఢీకొట్టిన ఆర్టీసీ బస్సు

పలువురికి గాయాలు..



నవతెలంగాణ-జిన్నారం

ఆర్టీసీ బస్సు చెట్టును ఢీకొట్టిన ఘటనలో పలువురికి గాయాలయ్యాయి. ఈ ఘటన జిన్నారం మండలం రాళ్లకత్వ గ్రామ శివారులో బుధవారం జరిగింది. జిన్నారం ఎస్ఐ విజయరావు తెలిపిన వివరాల ప్రకారం.. నర్సాపూర్ డిపోకు చెందిన ఏపీ29జెడ్1652 అనే నెంబర్ గల ఆర్టీసీ బస్సు బుధవారం నర్సాపూర్ నుంచి బయల్దేరి పటాన్‌చెరు వైపు వెళ్తున్నది. ఈ క్రమంలో మార్గమధ్యంలో జిన్నారం మండలం రాళ్లకత్వ శివారులోకి రాగానే.. రోడు పక్కనే ఉన్న ఓ చెట్టును బలంగా ఢీకొట్టింది. దాంతో బస్సు ముందు భాగం పూర్తిగా దెబ్బతిన్నది.దాంతో బస్సులో ప్రయాణిస్తున్న ఇమామ్‌నగర్ గ్రామానికి చెందిన పద్మ, సులపల్లి గ్రామానికి చెందిన ఇంద్రేశం అక్షిత్ గౌడ్, నల్లగండ్ల సాయి బాలరాజ్, సంజన, సికింద్రాబాద్‌కు చెందిన రాజనోళ్ల లక్ష్మి, రాళ్లకత్వ గ్రామానికి చెందిన వడ్ల మంజుల, కండక్టర్ గొల్ల పోచయ్య డ్రైవర్ ఎరుకల బుచ్చయ్యలతో పాటు పలువురికి గాయాలయ్యాయి. క్షతగాత్రులను ఆసుపత్రికి తరలించారు. కాగా బస్సు డ్రైవర్ ఎరుకల బుచ్చయ్య అతివేగంగా, అజాగ్రత్తగా బస్సు నడపడంతో ప్రమాదం జరిగిందని ఇమామ్‌నగర్ గ్రామానికి చెందిన కమలమ్మ ఫిర్యాదుతో పోలీసులు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నారు. ప్రమాదంలో గాయడిపన వారిని పటాన్చెరు అసెంబ్లీ సెగ్మెంట్ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ కాటా శ్రీనివాస్ గౌడ్, జిన్నారం ఎంపీపీ దమ్ము గొని రవీందర్ గౌడ్, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు దాసరి శ్రీకాంత్ రెడ్డి, జిన్నారం మండలం కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు వడ్డే కృష్ణ, ఇమామ్ నగర్ మల్లేష్ బృందం పరామర్శించింది.

ప్రమాదంపై డీఎస్పీ ఆరా..

పటాన్చెరువు డీఎస్పీ పురుషోత్తంరెడ్డి ఆసుపత్రిలో బస్సు ప్రమాద బాధితులను పరామర్శించారు.ఘటనకు సంబంధించిన అంశాలను ప్రమాదం తీరును తెలుసుకున్నారు.

విద్యార్థులే ఉపాధ్యాయులైన వేళ..



నవతెలంగాణ-హత్నూర

మండల కేంద్రమైన హత్నూరలోని కస్తూర్బా పాఠశాలలో బుధవారం స్వయం పరిపాలన దినోత్సవాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యార్థులే ఉపాధ్యాయులై తోటి విద్యార్థులకు పాఠాలు బోధించారు. ఉత్తమ ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు ఉపాధ్యాయులు బహుమతులు ప్రదానం చేశారు. ఎస్‌వోగా అశ్విని, కలెక్టర్‌గా అపర్ణ, డీఈవోగా ఇందు, జీసీడీఓగా శిరీష, ఎంఈఓగా భవాని, గీత, అశ్విని, పూర్తి, ఐశ్వర్య మధు, సోనీ, నికిత, మానస ఉపాధ్యాయులుగా వ్యవహరించారు. ఈ కార్యక్రమంలో వార్డెన్ విజయలక్ష్మి, టీచర్స్ సంగీత, తదితరులు పాల్గొన్నారు.

పారిశుధ్యంపై ప్రత్యేక అవగాహనా సదస్సు

నవతెలంగాణ-సదాశివపేట



మండలంలోని నందికంది గ్రామంలో పారిశుధ్యంపై బుధవారం ప్రత్యేక అవగాహనా కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా కలెక్టర్ వల్లూరి క్రాంతి, స్పెషల్ డీఎల్‌పీఓ అధికారులు హాజరై పారిశుధ్యంపై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా అధికారులకు సలహాలు, సూచనలు తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల ఎంపీడీవో పూజ, ఎంఈఓ అంజయ్య , ఎంపీ ఓ తదితర అధికారులు పాల్గొన్నారు.

కేవీపీఎస్ డైరీని ఆవిష్కరించిన ఎమ్మెల్యే చింతా ప్రభాకర్

నవతెలంగాణ-సంగారెడ్డి



కుల వివక్ష వ్యతిరేక పోరాట సంఘం(కేవీపీఎస్) 2024 నూతన సంవత్సర డైరీని సంగారెడ్డి ఎమ్మెల్యే చింతా ప్రభాకర్ బుధవారం ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ఈ డైరీలో అనేక చట్టాలు, మహనీయుల ముఖ్య ఘట్టాలు ఉన్నాయని.. ఇలాంటి డైరీ తీసుకురావడం అభినందనీయమన్నారు. కేవీపీఎస్ రాష్ట్ర ఉపాధ్యక్షులు అతిమెల మాణిక్ మాట్లాడుతూ.. ప్రతీయేడు రాష్ట్రవ్యాప్తంగా కేవీపీఎస్ డైరీని తీసుకువస్తున్నామన్నారు. కుల వివక్షకు వ్యతిరేకంగా, అంటరానితనం నిర్మూలనకు, విద్యా, వైద్యం ఉపాధి కోసం కేవీపీఎస్ పోరాడుతున్నదన్నారు. ఈ కార్యక్రమంలో కేవీపీఎస్ జిల్లా అధ్యక్షులు పి.అశోక్, జిల్లా సహాయ కార్యదర్శి ప్రవీణ్, జిల్లా కమిటీ సభ్యులు దత్తు, కేజీకేఎస్ జిల్లా కార్యదర్శి ఎస్.రమేష్ గౌడ్, సీఐటీయూ నాయకులు బాబురావు, ఎస్ఎఫ్ఐ జిల్లా కార్యదర్శి నల్లవల్లి రమేష్, నాయకులు వాణి, రవి, కిరణ్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.



శానిటేషన్ పనులు పరిశీలించిన అదనపు కలెక్టర్

నవతెలంగాణ-వట్‌పల్లి

మండలంలోని నాగులపల్లి, మరువెల్లి గ్రామాల్లో జరుగుతున్న శానిటేషన్ పనులను అదనపు కలెక్టర్ చంద్రశేఖర్ బుధవారం పరిశీలించారు. ఈ సందర్భంగా నాగులపల్లి గ్రామపంచాయతీలో ప్రత్యేక అధికారి అధ్యక్షతన ఏర్పాటైన సమావేశంలో అదనపు కలెక్టర్ మాట్లాడుతూ.. గ్రామాల్లో ఎప్పటికప్పుడు కార్యదర్శితో పాటు ప్రత్యేకాధికారులు తమకు కేటాయించిన పాలనకు ప్రత్యేక శ్రద్ధతో చేయాలన్నారు. విధుల్లో ఎవరూ కూడా నిర్లక్ష్యం వహించొద్దన్నారు. ఈనెల 15 వరకు శానిటేషన్ వారోత్సవాల ను అన్ని గ్రామ పంచాయతీలలో నిర్వహించాలన్నారు. ఆయన వెంట ఆయా గ్రామ పంచాయతీలకు చెందిన స్పెషల్ అధికారులు, గ్రామ కార్యదర్శులు తదితరులు ఉన్నారు.

బాలాజీ మిఠాయి బండార్ ప్రారంభోత్సవంలో నగేష్ షెట్కార్

నవతెలంగాణ-నారాయణఖేడ్‌రూరల్



నారాయణఖేడ్ మున్సిపాల్టీలో నూతనంగా ఏర్పాటు చేసిన బాలాజీ మిఠాయి బండార్‌ను ఉమ్మడి జిల్లా ప్రణాళిక సంఘం సభ్యులు నగేష్ షెట్కార్ చేతుల మీదుగా బుధవారం ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో కౌన్సిలర్లు ఆనంద్ స్వరూప్ షెట్కార్,శంకర్ సెట్,అరవింద్, మాజీ జడ్పీటీసీలు చందర్ నాయక్, రూప్ సింగ్,రషీద్, గోవింద్ రెడ్డి,సంగప్ప తదితరులు పాల్గొన్నారు.

మాజీ ఎంపీపీ బాలకిషన్ దశదిన ఖర్మలో ప్రముఖులు



నవతెలంగాణ-కల్హేర్

మండల కేంద్రమైన నిజాంపేట గ్రామానికి చెందిన ఖేడ్ మాజీ ఎంపీపీ కాలేరు బాలకిషన్ వారం క్రితం మృతి చెందారు. కాగా బుధవారం తన స్వగ్రామంలో దశదిన కర్మ కార్యక్రమం ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమానికి మాజీ ఉమ్మడి జిల్లా ప్రణాళిక సంఘం సభ్యులు నగేష్ షెట్కర్, తెలంగాణ రాష్ట్ర యూత్ కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి రాకేష్ షెట్కార్, యువ నేత సాగర్ షెట్కార్ హాజరై బాల్ కిషన్ చిత్రపటానికి పూలమాల వేసి నివాళ్లర్పించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ ఖేడ్ మండలాధ్యక్షులు తాహేర్ సాబ్, గ్రామస్తులు, కుటుంబ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

నిరుద్యోగ యువతకు వర్క్‌షాప్

నవతెలంగాణ-జోగిపేట



నిరుద్యోగ మహిళ యువతకు ఉపాధి అవకాశాలు ఎక్కువగా అన్నారు. తెలంగాణ రాష్ట్ర ఉపాధి, శిక్షణ డైరెక్టరెట్ (డీఈటీ), సంకల్ప్ స్కిల్ డెవలప్మెంట్, ఏపీ ప్రొడక్టివిటీ కౌన్సిల్ అధ్వర్యంలో అందోల్ జోగిపేట మున్సిపల్ సంయుక్తంగా స్థానిక స్వర్ణకారుల ఫంక్షన్‌హాల్‌లో సంగారెడ్డి జిల్లా నిరుద్యోగ యువత కోసం బుధవారం వర్క్‌షాప్ నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా అధికారిని వందన మాట్లాడుతూ.. స్వయం ఉపాధి, వేతన ఉపాధి, యువతులకు గల అవకాశాలు వివరించారు. నిరుద్యోగ యువతీ యువకులకు సర్టిఫికెట్లు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమములో అందోల్-జోగిపేట కమిషనర్ తిరుపతి, ఏపీసీసీ ప్రాజెక్ట్ కోఆర్డినేటర్ దుర్గా రెడ్డి, ట్రైనర్‌లు రామ్, బిక్షపతి తదితరులు పాల్గొన్నారు.

15వ తేదీ వరకు పారిశుధ్య వారోత్సవాలు



నవతెలంగాణ-న్యాల్‌కల్

నేటి నుంచి ఈనెల 15వ తేదీ వరకు మండలంలోని అన్ని గ్రామాల్లో ప్రత్యేక పారిశుధ్య వారోత్సవాలు జరగనున్నట్టు ఎంపీడీఓ వెంకటరెడ్డి, డిప్యూటీ తహసీల్దార్ రాజిరెడ్డి తెలిపారు. ప్రజలు, మహిళలు, యువకులు, నాయకులు స్వచ్ఛందంగా ముందుకు వచ్చి ఈ వారోత్సవాల్లో పాల్గొనాలన్నారు. మండలంలోని బసంత్‌పూర్, గంగావార్, మిర్జాపూర్(బి), రేజింతల్, చాల్కి, గుంజేటీ, రాఘవపూర్, టేకూర్ అన్ని గ్రామపంచాయతీలో గ్రామాల సమస్యల గుర్తింపునకు బుధవారం గ్రామసభలు నిర్వహించారు. ప్రత్యేకాధికారులు, పంచాయతీ సెక్రటరీలు, గ్రామ ప్రజలు, నాయకుల ఆధ్వర్యంలో వీధుల్లో తిరుగుతూ సమస్యలను గుర్తించారు. వారం రోజులపాటు నిర్వహించే పారిశుధ్యం స్పెషల్ డ్రైవ్‌లో తడి, పొడి చెత్త వేరు చేయడం, మంచినీటి ట్యాంకులు శుభ్రం చేయడం, దోమల పిచికారి మందు లాంటి పలు కార్యక్రమాలను చేపట్టాలన్నారు. ఈ కార్యక్రమంలో గ్రామాల ప్రత్యేక అధికారులు భాను కిరణ్, రాజిరెడ్డి, మారుతి రాథోడ్, సాబేర్ హుస్సేన్, సెక్రెటరీలు సంతోష్ కుమార్ , గాయత్రి, లక్ష్మి, నాయకులు తదితరులు ఉన్నారు.

నిరంతరం ప్రజా సంక్షేమానికే కృషి

నవతెలంగాణ-కల్హేర్



సర్పంచ్‌గా ఉన్న ఈ ఐదేండ్ల కాలంలో నిరంతరం ప్రజా సంక్షేమానికే కృషి చేశానని కృష్ణాపూర్ సర్పంచ్ హస్నాపురం కిష్టారెడ్డి అన్నారు. కృష్ణాపూర్ పంచాయతీ కార్యాలయంలో కల్హేర్ జెడ్పీటీసీ నరసింహారెడ్డి, ఎంపీటీసీ అంజయ్య సాగర్ ఆధ్వర్యంలో పంచాయతీ గత పాలకవర్గాన్ని బుధవారం ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా సర్పంచ్ కిష్టారెడ్డి మాట్లాడుతూ.. తనపై నమ్మకంతో గ్రామ ప్రథమ పౌరుడిగా ఎన్నుకున్న ప్రతీ ఒక్కరికి.. అలాగే పరిపాలన సౌలభ్యం కోసం తోడ్పాటును అందించిన వార్డు సభ్యులకు, పార్టీలకతీతంగా సహకరించిన గ్రామ నాయకులకు ధన్యవాదాలు తెలిపారు. అంతేకాకుండా ఎల్లవేళలా వెన్నుదన్నుగా నిలిచి అభివృద్ధికి తోడ్పాటును అందించి మాజీ ఎమ్మెల్యే భూపాల్‌రెడ్డికి కృతజ్ఞతలు తెలిపారు. స్థానిక ఎంపీపీ గుర్రపు సుశీల అంజయ్య, జెడ్పీటీసీ నరసింహారెడ్డి సహకారంతో గ్రామాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి చేసినట్టు చెప్పారు. అనంతరం గత పాలకవర్గాన్ని ఎంపీటీసీ, జెడ్పీటీసీ ఆధ్వర్యంలో ఘనంగా సన్మానించి.. జ్ఞాపికలను అందజేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా కోఆప్షన్ సభ్యులు అలీ, గ్రామ స్పెషల్ ఆఫీసర్, వార్డు మెంబర్లు, గ్రామ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

నాగిలిగిద్ద గ్రామంలో గ్రామ సభ

నవతెలంగాణ-నారాయణఖేడ్‌రూరల్



నాగిలిగిద్ద మండల కేంద్రంలో బుధవారం గ్రామసభ నిర్వహించారు. ఈ సందర్భంగా గ్రామంలోని మురికి కాలువలు, రోడ్లు, త్రాగునీరు, వీధిలైట్లు, అర్హులైన వారికి పింఛన్లు మౌలిక సదుపాయాలతో పాటు పలు సమస్యలను పరిష్కరించాలని గ్రామ కాంగ్రెస్ నాయకులు శంకర్, శ్రీకాంత్, సంజు పటేల్, వైద్యనాథ్ పటేల్ తదితరులు సెక్రటరీ దత్తు రెడ్డికి విన్నవించారు.

చెరకు రైతుల బకాయిలను వెంటనే చెల్లించాలి

- పరిశ్రమ ఉద్యోగుల వేతనాల కూడా..
- ట్రైడెంట్ పరిశ్రమ యాజమాన్యానికి కలెక్టర్ ఆదేశాలు

నవతెలంగాణ-సంగారెడ్డి



చెరకు రైతులకు జహీరాబాద్ ట్రైడెంట్ పరిశ్రమ చెల్లించాల్సిన బకాయిలు, ఫ్యాక్టరీ ఉద్యోగుల వేతనాలను ఈ నెలాఖరు లోగా ఖచ్చితంగా చెల్లించాలని జిల్లా కలెక్టర్ వల్లూరు క్రాంతి ఫ్యాక్టరీ యాజమాన్యానికి ఆదేశించారు. కలెక్టరేట్ మినీ సమావేశ మందిరంలో జిల్లా ఎస్పీతో కలిసి ట్రైడెంట్ చక్కర కంపెనీ యాజమాన్యం, నిజాం షుగర్స్ రివైవల్ కమిటీ సభ్యులు డాక్టర్ చంద్రశేఖర్, జహీరాబాద్ శాసనసభ్యులు మాణిక్ రావు, డీసీఎంఎస్ చైర్మన్ శివ కుమార్, రైతు ప్రతినిధులు, కంపెనీ ఉద్యోగ సంఘ ప్రతినిధులు, ఆర్డీఓ, చక్కెర శాఖ అధికారులతో బుధవారం కలెక్టర్ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ.. చెరకు రైతులకు ఎలాంటి నష్టం వాటిల్లినా ఉపేక్షించబోమని హెచ్చరించారు. రెవెన్యూ రికవరీ యాక్ట్ ప్రకారం కంపెనీని వేలం వేయడానికి ప్రకటించినప్పటికీ కంపెనీ యాజమాన్యం రైతులకు చెల్లించాల్సిన బకాయలు, ఉద్యోగుల వేతన బకాయిలు చెల్లించకుండా, నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్న యాజ మాన్యంపై కలెక్టర్ తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. ఫ్యాక్టరీని కచ్చితంగా నడపాలని, చెరకు రైతుల బకాయిలు, కంపెనీ ఉద్యోగుల వేతనాలు చెల్లించాలని స్పష్టం చేశారు. జాప్యం చేస్తూ ఇష్టారీతిగా వ్యవహరిస్తే చూస్తూ ఊరుకోమని, చీటింగ్ కేసులు నమోదు చేయడంతో పాటు మిగతా ఆస్తులన్నింటినీ జప్తు చేస్తామని హెచ్చరించారు. చెరకు రైతులు అధైర్యపడొద్దని, రైతులకు అండగా ప్రభుత్వం అన్ని విధాల అవసరమైన చర్యలు చేపడుతు ందన్నారు. ఈ సమావేశంలో ఎస్పీ రూపేష్, జహీరాబాద్ శాసనసభ్యులు మాణిక్ రావు,నిజాం షుగర్స్ రివైవల్ కమిటీ సభ్యులు డాక్టర్ చంద్రశేఖర్, డీసీఎంఎస్ చైర్మెన్ శివకుమార్, ట్రైడెంట్ చక్కెర ఫ్యాక్టరీ యాజమాన్యం డాక్టర్ రామ్‌నాథ్, డీఆర్ఓ నగేష్, జహీరాబాద్ ఆర్డీఓ వెంకారెడ్డి, డీఎస్పీ, చక్కెర శాఖ అసిస్టెంట్ కమిషనర్ రాజశేఖర్, చెరకు రైతుల ప్రతినిధులు, కంపెనీ కార్మిక సంఘ ప్రతినిధులు పాల్గొన్నారు.

విద్యారంగానికి అధిక నిధులపై 'అసెంబ్లీ'లో ప్రస్తావించాలి

- ఎమ్మెల్యే చింతా ప్రభాకర్‌కు ఎస్ఎఫ్ఐ వినతి

నవతెలంగాణ-సంగారెడ్డి



విద్యారంగానికి 30 శాతం నిధులు కేటాయించే విధంగా అసెంబ్లీలో ప్రస్తావించాలని ఎస్ఎఫ్ఐ ఆధ్వర్యంలో సంగారెడ్డి నియోజకవర్గ ఎమ్మెల్యే చింత ప్రభాకర్‌కు బుధవారం వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఎస్ఎఫ్ఐ జిల్లా కార్యదర్శి నల్లవల్లి రమేష్ మాట్లాడుతూ.. విద్యాభివృద్ధి కోసం విద్యారంగానికి 30శాతం నిధులు కేటాయించాలని కొఠారి కమిషన్ చెబుతున్నా.. ప్రభుత్వాలు మాత్రం నిమ్మకునీరెత్తినట్టు వ్యవహరిస్తున్నార న్నారు. రాష్ట్రంలో 14 లక్షల మంది స్కాలర్షిప్స్, ఫీజు రీయింబర్స్మెంట్ మీద ఆధారపడి చదువుతున్న విద్యార్థులు ఉన్నారన్నారు. ప్రభుత్వాలు అరకొరగా నిధులు కేటాయించడంతో విద్యార్థులకు సమయానికి స్కాలర్షిప్స్ రాక తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. దాంతో విద్యార్థులు చదువుకు దూరమయ్యే పరిస్థితి నెలకొన్నదన్నారు. విద్యాసంస్థల మౌలిక సదుపాయాలకు ప్రభుత్వాలు కేటాయించిన నిధులు సరిపోవడం లేదని.. కాబట్టి ఈ బడ్జెట్ సమావేశాల్లో అధిక నిధులు కేటాయించే విధంగా స్థానిక ఎమ్మెల్యేలు ప్రస్తావించాలని కోరినట్టు చెప్పారు. అందుకు ఎమ్మెల్యే సానుకూలంగా స్పందిస్తూ.. అసెంబ్లీలో ప్రస్తావిస్తానని హామీ ఇచ్చారన్నారు. ఈ కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ జిల్లా నాయకులు రవితేజ గౌడ్, వాణి పాల్గొన్నారు.

క్రషర్లపై తహసీల్దార్‌కు ఫిర్యాదు

నవతెలంగాణ-జిన్నారం

మండల పరిధిలోని మాదారం గ్రామపంచాయతీ పరిధిలో గల కంకర క్రషర్లు, క్వారీలు నిబంధనలకు విరుద్ధంగా ఇష్టారాజ్యంగా పేలుళ్లను నిర్వహిస్తూ ప్రజలను ఇబ్బందులకు గురిచేస్తున్నారని మాదారం యువజన సంఘాల ప్రతినిధులు సాయమోల్ల విజయ్ గౌడ్ బృందం బుధవారం జిన్నారం తహసీల్దార్ కార్యాలయంలో, స్థానిక సీఐ కార్యాలయంలో ఫిర్యాదు చేశారు. ఈ సందర్భంగా విజయ్ గౌడ్ మాట్లాడుతూ.. ఈ క్రషర్లు,క్వారీలతో సహజ సంపదను ఇష్టారాజ్యంగా కొల్లగొడుతున్నారని ఆరోపించారు. భయంకరమైన పేలుళ్ల వస్తుండడంతో.. ఎప్పుడు ఏం జరుగుతుందో అని ప్రజలు భయాందోళనలో కాలం వెల్లదీస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. లాభాల కోసం పర్యావరణాన్ని దెబ్బతీస్తూ నిబంధనలను తుంగలో తొక్కుతున్న సదరు కంకర క్రషర్లు, క్వారీలపై వెంటనే అధికారులు తగిన చర్యలు తీసుకోవాలని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో మాదారం యువజన సంఘాల ప్రతినిధులు, సాయమోల విజయ్‌గౌడ్, రామన్‌సింగ్, సుదర్శన్ గణేష్ పాల్గొన్నారు.

డిగ్రీ కళాశాలలో 'పిల్లల కోసం ప్రోగ్రాం'

నవతెలంగాణ-జోగిపేట

జోగిపేట నెహ్రూ మెమోరియల్ ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో కళాశాల ప్రిన్సిపాల్ రమేష్ అధ్యక్షతన 'పిల్లల కోసం ప్రోగ్రాం'లో భాగంగా కళాశాలలో ఉన్న ఎన్ఎస్ఎస్ వాలంటీర్స్‌కు శిక్షణను ఇవ్వడం కోసం రాష్ట్రస్థాయిలో నియమింపబడ్డ అధికారుల ద్వారా బుధవారం శిక్షణ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో కళాశాల వైస్ ప్రిన్సిపాల్ డాక్టర్ పి.అడవి రాజు, కళాశాల ఎన్ఎస్ఎస్ యూనిట్ ప్రోగ్రాం అధ్యాపకులు ఏ.అనసూర్య, డాక్టర్ జి పండరి, అకాడమిక్ కోఆర్డినేటర్ ఏ. గోపాల్, ఇతర అధ్యాపక మరియు అధ్యాపకేతర బృందం పాల్గొన్నారు.

గ్రామాలభివృద్ధికి ప్రజలు సహకరించాలి

నవతెలంగాణ-ఝరాసంగం



గ్రామాలభివృద్ధి కోసం ప్రజలందరూ సహకరించాలని ఝరాసంగం మండల ఎంపీడీవో సుజాత అన్నారు. బర్దిపూర్, ఎల్గోయి గ్రామాల్లో ఎంపీడీవో సుజాత, వనంపల్లి గ్రామంలో గ్రామపంచాయతీ ప్రత్యేక అధికారి లక్ష్మయ్య మండల కేంద్రంలో బిక్షపతి తదితరులు ఆయా గ్రామాల్లో బుధవారం గ్రామ సభలు నిర్వహించారు. వివిధ వార్డుల్లో గ్రామ కార్యదర్శులు, గ్రామ ప్రజలతో కలిసి పర్యటించారు. ఆయా వార్డుల్లో ప్రజలు వివరించిన సమస్యలను పరిష్కరించడానికి కృషి చేస్తామన్నారు. అనంతరం గ్రామపంచాయతీ కార్యాలయంలో సమావేశం నిర్వహించి పలు అంశాలపై చర్చించారు. పారిశుద్ధ్యం, తాగునీరు, అంతర్గత రహదారులు, వీధి దీపాలు, అదనపు విద్యుత్ స్తంభాలు, నీటి ట్యాంకుల శుభ్రత తదితర సమస్యలను ప్రజలు సమావేశం దృష్టికి తీసుకువచ్చి పరిష్కరించాలని కోరారు. గ్రామ అభివృద్ధి కోసం ప్రజలు సహకరించాలని ఉన్న నిధులతో సమస్యలను పరిష్కరించడం జరుగుతుందని ప్రత్యేక అధికారులు మాట్లాడుతూ వివరించారు. గ్రామంలో అంతర్గతంగా సీసీ రోడ్లు చూడముచ్చటగా ఉన్నాయని,నిధులు మంజూరు జరిగినట్లయితే పూర్తిస్థాయిలో సీసీ రోడ్లు నిర్మించడానికి వీలు కలుగు తుందన్నారు. నిర్దేశించిన ప్రకారం ప్రజల సమస్యలను అందరి సహకారంతో చేపట్టడం జరుగుతుందన్నారు. కేతకి సంగమేశ్వర పరిసర ప్రాంతాలలో పంచాయతీ కార్యదర్శి శ్రీనివాస్‌తో కలిసి ప్రత్యేక అధికారి దీక్షపతి పర్యటించి బాలాద్రి వాగులో ఉన్న చెత్త చెదరని శుభ్రం చేయించారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శులు ధనరాజ్, గీతాంజలి, ,అంగన్వాడీ టీచర్ విజయ, మరియ, రీనమ్మ, శాంతమ్మ ఆశ కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

ఖేడ్ అభివృద్ధికి రూ.26 కోట్లు మంజూరు

- ఎమ్మెల్యే పట్లోల సంజీవరెడ్డి

నవతెలంగాణ-నారాయణఖేడ్‌రూరల్



నారాయణఖేడ్ నియోజకవర్గ అభివృద్ధి కోసం ఎస్డీఎఫ్ నుంచి రూ.10కోట్లు, ఎన్ఆర్ఈజీఎస్ రూ. 15.5 కోట్ల నిధులు మంజూరు అయినట్టు ఎమ్మెల్యే పట్లోళ్ల సంజీవరెడ్డి తెలిపారు. ఈ సందర్భంగా బుధవారం విలేకర్ల సమావేశంలో ఎమ్మెల్యే మాట్లాడుతూ.. అంగన్వాడి సెంటర్ల మౌలిక సదుపాయాల కోసం ఆరు కోట్లు ఇవ్వనున్నట్టు చెప్పారు. గత ప్రభుత్వం నిధులు లేకున్నా వేలాది ప్రొసీడింగ్స్ ఇచ్చారని ఆరోపించారు. ఆ ప్రొసీడింగ్స్‌కు నిధులు కేటాయించి అభివృద్ధి పరుస్తా మన్నారు. ఖేడ్ ప్రాంతంలో పరిశ్రమలు స్థాపించాలని ముఖ్యమంత్రి, ఐటీ మంత్రికి విన్నవించగా.. 100 ఎకరాల ప్రభుత్వ భూమి ఉంటే పరిశ్రమలు స్థాపించడానికి అవకాశం ఉంటుందని వారు హామీ ఇచ్చారన్నారు. స్కిల్ డెవలప్మెంట్ కోసం నాలుగెకరాల స్థలం కేటాయించి రూ.10 కోట్ల నిధులు సమీకరించి అభివృద్ధి పరుస్తామని ప్రపోజల్ పంపినట్టు చెప్పారు. నారాయణఖేడ్ నియోజకవర్గానికి అదనంగా రూ.22 కోట్లు నిధులు ఇవ్వాలని ప్రపోజల్ పెట్టగా.. ముఖ్యమంత్రి సానుకూలంగా స్పందించారన్నారు. ఏ పార్టీ కాంట్రాక్ట్ అయినా సరే అభివృద్ధి పనులు చేయడానికి ముందుకు రావాలని.. వాళ్లకు బిల్లు ఇప్పించే బాధ్యత తమది అన్నారు. నారాయణఖేడ్ నుంచి నల్లవాగు రోడ్డు వెడల్పు పనులు చేపట్టడం జరుగుతుందన్నారు. కొంత మంది ఓర్వలేనితనంతో ముఖ్యమంత్రిని అసభ్య పదజా లంతో దూషిస్తున్నారని.. దాన్ని తీవ్రంగా ఖండిస్తున్నామన్నారు. అలా మాట్లాడితే ఊరికేనేది లేదని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో డీసీసీ ప్రధాన కార్యదర్శి పట్లోల చంద్రశేఖర్ రెడ్డి, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు భోజిరెడ్డి, రమేష్ చౌహన్, పండరి రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

'తేనెటీగల' అంతం మానవ మనుగడకే ప్రమాదం

- జయశంకర్ వ్యవసాయ విశ్వవిద్యాలయ సహాయ ఆచార్యురాలు డాక్టర్ సునీత

నవతెలంగాణ-పటాన్‌చెరు



తేనెటీగల జాతి అంతం జరిగితే మానవ మనుగడకు ప్రమాదమని జయశంకర్ వ్యవసాయ విశ్వవిద్యాలయ సహాయ ఆచార్యురాలు డాక్టర్ సునీత అన్నారు. పటాన్‌చెరు పట్టణంలోని డాక్టర్ అబ్దుల్ కలాం ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో ఎంటర్ప్రెన్యూర్షిప్ డెవలప్ మెంట్ ఆధ్వర్యంలో తేనెటీగల సాగు, దాని యొక్క వాణిజ్య ఉపయోగాలు అనే అంశంపై బుధవారం విద్యార్థులకు సదస్సును నిర్వహించారు. ఈ సదస్సుకు డాక్టర్ సునీత ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడుతూ... తేనెటీగల జాతి అంతం జరిగితే మానవ మనుగడకు ప్రమాదం అని గుర్తు చేశారు. ప్రిన్సిపాల్ డాక్టర్ రాజేంద్రప్రసాద్ మాట్లాడుతూ.. పర్యావరణ అనుకూల వ్యాపారాలు అవకాశాలను అందిపుచ్చుకోవాలని పిలుపునిచ్చారు. తేనె పెంపకంలో వెలువడే మైనం, ప్రోపోలిస్ యొక్క ఆదాయ వనరుల అవకాశాలను, ఈ కార్యక్రమ నిర్వాహణ కర్త వీరేందర్ విద్యార్థులకు వివరించారు. తక్కువ వ్యవధి, పెట్టుబడితో చేయగల తేనెటీగల పెంపకం ఎంతో ఉపయో గకరమని వైస్ ప్రిన్సిపాల్ అల్లంరెడ్డి అభిప్రాయపడ్డారు. పరపరాగ సంపర్కంతో పంటల్లో అధిక దిగుబడి పొం దవచ్చని డా.శ్రీనివాసరావు తెలిపారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ విశ్వ విద్యాలయ అధికారులు డా.ఉదయ్, డా.స్నేహలత, కళాశాల ఆచార్యులు డా.రాజిరెడ్డి,రాధిక, కృష్ణ, రవీందర్,హరిత, జానయ్య,స్వప్న,డా.భగ్గు పాల్గొన్నారు.

లిటిల్ స్టార్ స్కూల్ పై చర్యలు తీసుకోవాలి




నవతెలంగాణ-సంగారెడ్డి

కంగ్టి మండల కేంద్రంలో ప్రభుత్వ నిబంధనలకు విరుద్ధంగా నడిపిస్తున్న లిటిల్ స్టార్ స్కూల్ పై చర్యలు తీసుకోవాలని ఎస్ఎఫ్ఐ ఆధ్వర్యంలో జిల్లా విద్యాశాఖ అధికారి వెంకటేశ్వర్లుకు బుధవారం వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఎస్ఎఫ్ఐ జిల్లా కార్యదర్శి నల్లవల్లి రమేష్ మాట్లాడుతూ.. కంగ్టి మండల కేంద్రంలో ఉన్న లిటిల్ స్టార్ స్కూల్.. ప్రభుత్వ నిబంధనలు తుంగలో తొక్కుతూ కమర్షియల్ బిల్డింగ్‌లో స్కూల్‌ను నడిపిస్తున్నదన్నారు. రోడ్డు పక్కనే ఉన్న బిల్డింగ్‌లో స్కూల్ ఉండడంతో.. విద్యార్థులు రోడ్డు మీదికి వచ్చి ప్రమాదాలు జరిగే అవకాశమున్నదని ఆవేదన వ్యక్తం చేశారు. ఆ స్కూల్‌కు కనీసం గ్రౌండ్ కూడా లేదన్నారు. స్కూల్ యజమానికి గవర్నింగ్ బాడీ అంటే కూడా తెల్వని స్థితిలో ఉన్నారని మండిపడ్డారు.వెంటనే సదరు యాజమాన్యంపై చర్యలు తీసుకుని.. గుర్తింపు రద్దు చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా నాయకులు రవి కిరణ్ గౌడ్, వాణి తదితరులు పాల్గొన్నారు.

గ్రామ బహిష్కరణ చేసిన పెత్తందారులను కఠినంగా శిక్షించాలి

నవతెలంగాణ-సంగారెడ్డి



కల్లుగీత కార్మికులను, గౌడ కుటుంబాలను గ్రామ బహి ష్కరణ చేసిన పెత్తందారులను కఠినంగా శిక్షించాలని కల్లుగీత కార్మిక సంఘం రాష్ట్ర కార్యదర్శి ఎస్.రమేష్ గౌడ్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. జగిత్యాల జిల్లా మెట్టుపల్లి మండలం ఆత్మన గర్, ఆత్మకూరు గ్రామాలకు చెందిన 100 గౌడ కుటుంబాలను విలేజ్ డెవలప్మెంట్ కమిటీ (వీడిసి)ల పేరుతో గ్రామ పెత్తందారులు బహిష్కరించడాన్ని తీవ్రంగా ఖండిస్తున్నామన్నారు. సదరు గ్రామంలో గౌడ సంఘం సభ్యులందరూ 20ఏండ్ల క్రితం 22 ఎకరాల భూమిని కొని రిజిస్ట్రేషన్ చేయించుకున్నారన్నారు. ఆ భూమిలో కల్లు గీత వృత్తి చేసుకు నేందుకు ప్రయత్నించగా వీడిసి సభ్యులు అడ్డుకొని.. గౌడ కుటుంబాలను గ్రామ బహిష్కరణ చేస్తున్నట్లు తీర్మానం చేయడం దారుణమన్నారు. గ్రామ బహిష్కరణకు పాల్పడిన పెత్తందారులను శిక్షించాలని, కల్లుగీత కార్మికుల ఉపాధిని కాపాడి సామాజిక రక్షణ కల్పించాలని డిమాండ్ చేశారు.

సమస్యల పరిష్కారానికి కృషి చేస్తా

నవతెలంగాణ-మునిపల్లి



మండల పరిధిలోని మేళాసంఘం గ్రామంలో బుధవారం గ్రామసభ నిర్వహించారు. ఈ సందర్భంగా వీధి దీపాలు, బోర్ మోటార్లు, మురికి కాలువల లాంటి పలు సమస్యలను స్పెషల్ ఆఫీసర్ శివకుమార్ దృష్టికి గ్రామస్తులు తీసుకెళ్లారు. వెంటనే ఆయన స్పందిస్తూ.. వాటి పరిష్కారానికి కృషి చేస్తామన్నారు, ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీపీ రాంరెడ్డి, కార్యదర్శి వాణి, ప్రదీప్ రెడ్డి,నాయకులు గ్రామస్తులు తదితరులు ఉన్నారు.

రమాబాయి అంబేద్కర్ త్యాగం మరువలేనిది









నవతెలంగాణ-సంగారెడ్డి

రమాబాయి అంబేద్కర్ త్యాగం మరువలేనిది అని బీసీ సంఘం ప్రధాన కార్యదర్శి, తెలంగాణ ఉద్యమకారుడు బీరయ్య యాదవ్ అన్నారు. బుధవారం రమాబాయి అంబేద్కర్ జయంతిని పురస్కరించు కుని.. స్థానిక ఐబిలో బిసి, దళిత సంఘాల ఆధ్వర్యంలో ఆమె చిత్రపటానికి పూలమాలవేసి ఘనంగా నివాళ్లర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. రమాబాయి త్యాగం వల్లనే ఈ దేశానికి బాబా సాహెబ్ అంబేద్కర్ ఎంతోసేవ చేశారని గుర్తు చేశారు. వారి జీవితాన్ని ఆదర్శంగా తీసుకొని ముందుకు సాగాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో అంబేద్కర్ సేవ సమితి రాష్ట్ర అధ్యక్షులు కొండాపురం జగన్, అల్ ఇండియా అంబేద్కర్ సంఘం జిల్లా అధ్యక్షులు పంబలా దుర్గాప్రసాద్, దళిత సీనియర్ నాయకుడు నాగయ్య, జిల్లా ప్రధాన కార్యదర్శి ప్రవీణ్ సంచుల,మల్లేష్ యాదవ్, బస్వరాజ్, మోహన్ రాజు, పురుషోత్తం, విద్యార్థి నాయకుడు అఖిల్, అంజద్, రాములు తదితరులు పాల్గొన్నారు.

రమాబాయి అంబేద్కర్ 126 జయంతి సందర్భంగా సంగారెడ్డి జిల్లా కేంద్రంలోని కేవీపీఎస్ కార్యా లయంలో ఆమె చిత్రపటానికి పూలమాలవేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా కేవీపీఎస్ రాష్ట్ర ఉపా ధ్యక్షులు అతిమేల మాణిక్ మాట్లాడుతూ.. మహనీయులు అంబేద్కర్ జీవిత భాగస్వామి అయిన రమాబాయి కడు పేదరికంలో జీవితం గడిపారన్నారు. నలుగురు సంతానంలో ముగ్గురు పిల్లలు హాస్పిటల్‌లో చూపించే స్థితి లేక చనిపోయారని.. అయినా దేశంలోని కోట్లాదిమంది పిల్లలు మన పిల్లలే అని చాటి చెప్పిన మహోన్నత వ్యక్తిత్వం రమా బాయిది అని కొనియాడారు. రమాబాయి అంబేద్కర్ జీవితం నేటి తరానికి స్ఫూర్తిదాయకమన్నారు. ఈ కార్యక్రమంలో కేవీపీఎస్ జిల్లా అధ్యక్షుడు అశోక్, సీఐటీయూ జిల్లా కార్యదర్శి సాయిలు, నాయకులు యాదగిరి, బాబురావు, కల్లు గీత కార్మిక సంఘం అధ్యక్షులు రమేష్ గౌడ్, కేవీపీఎస్ జిల్లా సహాయ కార్యదర్శి ప్రవీణ్ నాయకులు శ్రీనివాస్, దత్తు,వాణి, రవి కిరణ్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

నారాయణఖేడ్‌రూరల్ : కేవీపీఎస్ ఖేడ్ కార్యాలయంలో రమాబాయి చిత్రపటానికి పూలమాలతో నివాళ్లర్పించారు. ఈ సందర్భంగా కేవీపీఎస్ జిల్లా ఉపాధ్యక్షులు కొటారి నర్సింలు, కాన్సిరాం మాట్లాడుతూ.. కుటుంబ జీవితంలో ఎన్ని కష్టాలు, నష్టాలు జరిగినా ఆమె ఏరోజు చలించి పోలేదని.. సమస్యలకు లొంగిపోకుండా అంబేద్కర్ ఉద్యమానికి వెన్నుదన్నుగా ఉన్నారన్నారు.కార్యక్రమంలో అంబేద్కర్ యువజన సంఘం డివిజన్ అధ్యక్షులు , కాన్షీరాం కేవీపీఎస్ జిల్లా కమిటీ సభ్యులు, మోషప్ప, రాహుల్,సామాజిక నాయకులు, దేవదాస్, రమేశ్, నిగప్ప తదితరుల పాల్గొన్నారు.

అంబేద్కర్ భవన్‌లో భీమ్సేన తుకారం రాజకుమార్, సంజీవ్, రఘు తదితరులు రమాబాయి జయంతిని ఘనంగా నిర్వహించారు.

హత్నూర : మండలంలోని గుండ్లమాచునూర్ గ్రామంలో అల్ ఇండియా సమతా సైనిక్ దళ్ ఆధ్వర్యంలో రమాబాయి చిత్ర పటానికి పూలమాల వేసి ఘనంగా నివాళ్లర్పించారు. ఈ సందర్భంగా అల్ ఇండియా సమతా సైనిక్ దళ్ రాష్ట్ర ఉపాధ్యక్షులు దళిత రత్న సాయమోల్లా నర్సింగ్ రాజ్ మాట్లాడుతూ.. రమాబాయి ఎన్ని ఇబ్బందులు పడినా ఎల్లవేళలా తన భర్త అంబేద్కర్ వెన్నంటే నిలిచిందన్నారు. అలాంటి మాతృమూర్తి జయంతిని ఘనంగా నిర్వహించడం ఆనందంగా ఉన్నదనానన్రు. ఈ కార్యక్రమంలో గ్రామ ఉపా అధ్యక్షులు కృష్ణా,రాజు, నాగరాజు, సాయి, అశోక్, బాల్‌రాజ్, శివ, దేవమ్మ, శోభ, నిర్మల, చంద్రకళ తదితరులు పాల్గొన్నారు.

3

నవతెలంగాణ

సమగ్ర తెలుగు దినపత్రిక

మెదక్

గురువారం | 08 ఫిబ్రవరి 2024 | www.navatelangana.com

డిగ్రీ కళాశాలలో సైబర్ సెక్యూరిటీపై సదస్సు



నవతెలంగాణ-మెదక్ టౌన్

మెదక్ ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో బుధవారం మెదక్ జిల్లా సైబర్ సెక్యూరిటీ విభాగం, కళాశాల కంప్యూటర్ విభాగం సంయుక్తంగా విద్యార్థులకు సైబర్ సెక్యూరిటీ అంశంపై అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా విచ్చేసిన అదనపు పోలీసు సూపరింటెండెంట్ మహేందర్ మాట్లాడుతూ ఆన్ లైన్ లావాదేవీల పట్ల జాగ్రత్తగా వ్యవహరించాలని సూచించారు. ముఖ్య వక్తగా హాజరైన సైబర్ సెక్యూరిటీ విభాగం డి.ఎస్.పి శ్రీనివాస్ రెడ్డి విద్యార్థులకు సైబర్ నేరాలపై సమగ్రమైన అవగాహన కలిగించి తగు జాగ్రత్తలు సూచించారు. ఈ కార్యక్రమంలో స్థానిక సైబర్ క్రైమ్ డీఎస్పీ సుభాష్ చంద్రబోస్, షీ టీం ప్రతినిధి రుక్సానా బేగం, భరోసా ప్రతినిధులు విద్యార్థులకు చక్కటి అవగాహన కలిగించారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపల్ డాక్టర్ హుస్సేన్, కంప్యూటర్ విభాగం ఇంచార్జ్ అధిపతి డాక్టర్ తిరుమల రెడ్డి, అధ్యాపకులు ప్రవీణ్ కుమార్, డాక్టర్ శరత్ రెడ్డి, డా. చంద్ర శేఖర్, డాక్టర్ వామనమూర్తి, కాశీ విశ్వనాథ్, నరేష్, నిదర్శిని, హరిత పాల్గొన్నారు.

మంత్రి కొండ సురేఖను కలిసిన నవీన్ గుప్తా

నవతెలంగాణ-నర్సాపూర్



దేవదాయ శాఖ మంత్రి,, ఉమ్మడి మెదక్ జిల్లా ఇన్చార్జి మంత్రి కొండ సురేఖను బుధవారం శివంపేట మండల కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు నవీన్ గుప్తా పుష్పగుచ్చాలు అందజేసి మర్యాదపూర్వకంగా కలిశారు. హైదరాబాదులోని తెలంగాణ రాష్ట్ర సచివాలయంలో మంత్రిని కలిసి శివంపేటలో నెలకొన్న సమస్యలను తెలియజేసి, సమస్యల పరిష్కారానికి చర్యలు తీసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఆయన వెంట కాంగ్రెస్ నాయకులు అరుణ్ కుమార్ తదితరులు ఉన్నారు.

15న సెలవు దినంగా ప్రకటించాలి

అర్కెల ఎంపిటిసి మౌనిక రాజు నాయక్



నవతెలంగాణ-పాపన్నపేట

గిరిజనుల ఆరాధ్యదైవం సంత్ సేవాలాల్ మహరాజ్ జయంతి సందర్భంగా ఈ నెల 15వ తేదిన సెలవు ప్రకటించాలని అర్కెల ఎంపిటిసి మౌనిక రాజునాయక్ విజ్ఞప్తి చేశారు, బుధవారం ఆమె మాట్లాడుతూ సంత్ సేవాలాల్ 15కోట్ల జనాభా కలిగిన గిరిజనుల ఆరాధ్య దైవమని పేర్కొన్నారు. దేశంలోని వారి వారి కులాలకు మతాలకు చెందిన వారికి పండుగలకు సెలవులున్నాయని, గిరిజనులకు మాత్రం ఒక్క రోజు సెలవు లేదన్నారు. బంజారాలు మాత్రం ప్రత్యేక వేషధారణ, భాష సంస్కృతి సంప్రదాయాలను కలిగి ఉన్నారని తెలిపారు. బంజారా జాతి వారు 29 రాష్ట్రాలలో బంజారా భాష మాట్లాడతారని వెల్లడించారు. దేశంలోని అన్ని తండాల్లో భవాని మాత, సేవాలాల్ మహరాజ్ ఆలయాల వద్ద పెద్ద ఎత్తున సంస్కృతి, సంప్రదాయాలతో మహా భోగ్ బండార్ పూజలు నిర్వహిసారన్నారు. కావున ఈ నెల 15వ తేదిన సెలవు దినంగా ప్రభుత్వం ప్రకటించాలన్నారు.

రోడ్డు నియమ నిబంధనలు పాటించాలి



నవతెలంగాణ-నిజాంపేట

మండలంలోని ప్రజలందరూ రోడ్డు నియమ నిబంధనలు పాటించాలని రామాయంపేట సిఐ వెంకటేష్ అన్నారు. మండల కేంద్రంలోని పోలీస్ స్టేషన్ ఆవరణలో ప్రజలకు అవగాహన కల్పిస్తూ మాట్లాడారు. ద్విచక్ర వాహనాలు నడిపే ప్రతి వ్యక్తి హెల్మెట్ ధరించాలని హెల్మెట్ ధరించని యెడల తలకు బలమైన గాయాలు తగిలి వెంటనే చనిపోతారన్నారు. వారి కుటుంబాలు రోడ్డు పాలు అయితాయన్నారు. కార్లు నడిపే వ్యక్తులు తప్పకుండా సీట్ బెల్ట్ పెట్టుకోవాలన్నారు. ఆటోలో పరిమితికి మించి ప్రయాణికులను తీసుకోకూడదని సూచించామన్నారు. ఎవరైనా మద్యం సేవించి ఆటో నడిపినా ఆటోలో ప్రయాణం చేయకూడదని తెలిపారు. ద్విచక్ర వాహనదారులు బైకు నడిపేటప్పుడు ఇద్దరే ప్రయాణం చేయాలని ఎక్కువ మంది ప్రయాణం చేస్తే కేసులు నమోదు చేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో ఎస్సై శ్రీనివాసరెడ్డి, హెడ్ కానిస్టేబుల్ సునీత, వేణుగోపాల్, సాయిబాబా, రజాక్, లక్ష్మణ్ గౌడ్, వినోద్, ప్రవీణ్, వెంకటాపూర్ మాజీ సర్పంచ్ ధర్మారెడ్డి గ్రామస్తులు మాజీ ఉపసర్పంచ్ బాబు, ఎండి ఇబ్రహీం, బండారి ఎల్లం, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

గ్రామాల్లో పారిశుధ్య పనులు



నవతెలంగాణ-వెల్దుర్తి

ఉమ్మడి మాసాయిపేట్ వెల్దుర్తి మండలాల్లో ప్రత్యేక అధికారుల పరిపాలనలో భాగంగా అన్ని గ్రామ పంచాయతీల్లో శానిటేషన్ ప్రోగ్రామ్ నిర్వహించారు. బుధవారం మండల పరిధిలోని నెల్లూరు గ్రామ పంచాయతీ కార్యాలయంలో ఎంపీపీ స్వరూప నరేందర్ రెడ్డి, వైస్ ఎంపీపీ సుధాకర్ గౌడ్, గ్రామపంచాయతీ కార్యదర్శులతో కలిసి శానిటేషన్ ప్రోగ్రాం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎంపీపీ స్వరూప నరేందర్ రెడ్డి మాట్లాడారు. అన్ని గ్రామపంచాయతీలో వాడ వాడల పరిశుభ్రంగా ఉంచుకోనేందుకు ప్రజలు భాగస్వాములు కావాలని సూచించారు. ప్రత్యేక అధికారులు అందుబాటులో ఉండి గ్రామపంచాయతీ సెక్రటరీతో ఎప్పటికప్పుడు గ్రామాలను పరిశుభ్రంగా ఉంచాలని సూచించారు. రానున్న ఎండాకాలంలో దృష్టిలో ఉంచుకొని తాగునీటి ఎద్దడి తలెత్తకుండా ముందస్తు జాగ్రత్తగా ఉండాలని సూచించారు. డ్రైనేజీలు వాటర్ ట్యాంకులు ప్రధాన వీధులు ఎప్పటికప్పుడు శుభ్రంగా ఉంచాలని సూచించారు. మాసాయిపేట మండలం అక్కింపేట గ్రామపంచాయతీలో సమావేశం ఏర్పాటు చేసి పరిశుభ్రతపై అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో నెల్లూరు ఎంపీటీసీ బాబు ప్రజలు పాల్గొన్నారు.

ఎస్సైలకు ఘన సన్మానం



నవతెలంగాణ-పెద్దశంకరంపేట

పెద్ద శంకరంపేట పోలీస్ స్టేషన్‌కు బదిలీపై వచ్చిన శంకర్ ఎస్ఐతో పాటు బదిలీపై వెళ్తున్న ఎస్సై బాలరాజుకు మండల ప్రజలు, సిబ్బంది ఘనంగా సన్మానించారు. రెండు సంవత్సరాల కాలంలో మండలంలో ఎలాంటి సమస్యలు రాకుండా ఎంతో నేర్పుగా ఎస్ఐ బాలరాజు ఉద్యోగ నిర్వహణ చేశారని అల్లాదుర్గం సీఐ రేణుక కొనియాడారు. మల్క్యార్ పోలీస్ స్టేషన్ నుంచి బదిలీపై వచ్చిన శంకర్ ఎస్సైకి మండల ప్రజలు నాయకులు ఘనంగా స్వాగతం పలికి సన్మానించారు. అల్లాదుర్గం సర్కిల్ ఇన్స్పెక్టర్ రేణుక రెడ్డి ఆధ్వర్యంలో సిబ్బంది మండలంలోని సర్పంచులు, పాత్రికేయులు ఘనంగా సన్మానించారు.

మల్లన్న స్వామిని దర్శించుకున్న ఎమ్మెల్యే సునితా రెడ్డి



నవతెలంగాణ-కౌడిపల్లి

మండలంలోని బూరుగడ్డ గ్రామంలో మూడు రోజులుగా జరుగుతున్న మల్లన్న స్వామి జాతర ఉత్సవాలకు బుధవారం నర్సాపూర్ నియోజకవర్గ ఎమ్మెల్యే సునితా లక్ష్మారెడ్డి హాజరై స్వామివారిని దర్శించుకున్నారు. అనంతరం ఆమె స్వామి వారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆమె మాట్లాడుతూ మల్లన్న స్వామి కృపా కటాక్షంతో ప్రజలంతా పాడిపంటలతో సుఖ సంతోషాలతో వర్ధిల్లాలని కోరారు. ప్రతి ఒక్కరూ దైవచింతన కలిగి ఉంటే మనశ్శాంతితో పాటు మంచి ఆరోగ్యం వస్తుందన్నారు. స్వామివారికి బుధవారం ఒగ్గు కథ, హోమం, బోనాలు, ఇతర పూజా కార్యక్రమాలు నిర్వహించారు. యాదవ సంఘం సభ్యులు ఎమ్మెల్యే సునీత రెడ్డికి శాలువా పూలమాలతో ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో గ్రామ మాజీ సర్పంచ్ తాటి అంజమ్మ నర్సింలు, ఎంపీపీ రాజు, జెడ్పిటిసి కవిత అమర్ సింగ్, ఎంపీటీసీల ఫోరం మండల అధ్యక్షులు గుంజరి ప్రవీణ్ కుమార్ పంచాయతీరాజ్ డిఈ అమరేశ్వర్, సార రామా గౌడ్, నాగసాన్పల్లి సర్పంచ్ అల్మాయపేట ఎల్లం, మైపాల్ రెడ్డి, మాజీ సర్పంచ్ సాయ గౌడ్, నాయకోటి లింగం, కొండల్ రెడ్డి, మహిపాల్ రెడ్డి, నర్సింగరావు, యాదవ సంఘం సభ్యులు పాల్గొన్నారు.

బీజేపీ ప్రభుత్వ మత రాజకీయాలను తిప్పికొట్టాలి

- 16న అఖిల భారత సమ్మెను జయప్రదం చేయాలి
- సీఐటీయూ జిల్లా ఉపాధ్యక్షులు ఏ.మల్లేశం



నవతెలంగాణ-మెదక్

బీజేపీ ప్రభుత్వ మత రాజకీయాలను తిప్పికొట్టాలని సీఐటీయూ జిల్లా ఉపాధ్యక్షులు ఏ. మల్లేశం పేర్కొన్నారు. బుధవారం మెదక్ సీఐటీయూ కార్యాలయంలో ఏర్పాటు చేసిన జిల్లా సదస్సులో ఆయన మాట్లాడుతూ బీజేపీ ప్రభుత్వం అనుసరిస్తున్న కార్మిక, రైతు, ప్రజా వ్యతిరేక విధానాలను ఎండగట్టేందుకు ప్రజలు చైతన్యవంతులు కావాలన్నారు. రాబోయే పార్లమెంటు ఎన్నికల్లో విజయం కోసమే బీజేపీ మత రాజకీయాలకు తెరలేపుతూ అయోధ్య రామ మందిరాన్ని ముందుకు తీసుకువచ్చిందన్నారు. నిర్మాణం పూర్తికాకుండానే అయోధ్య రామ మందిరంలో విగ్రహ ప్రతిష్ట చేయడం సరికాదని పీఠాధిపతులు సూచించినా పట్టించుకోలేదన్నారు. అక్షింతల పేరుతో ప్రతి ఇంటికి వెళ్తూ ప్రజలు ఎదుర్కొంటున్న ఇబ్బందులు, సమస్యలను పక్కదారి పట్టించే ప్రయత్నం చేస్తూ మతం మత్తులో ముంచుతుందన్నారు. బీజేపీ మతోన్మాద చర్యలను తిప్పికొట్టేందుకు దేశంలోని అన్ని జాతీయ కార్మిక సంఘాలు (రైతు సంఘాల ఐక్యవేదిక) సంయుక్త కిసాన్ మోర్చా, అఖిలభారత వ్యవసాయ కార్మిక సంఘం, అఖిల భారత కిసాన్ సభలు సంయుక్తంగా ఫిబ్రవరి 16న దేశవ్యాప్తంగా గ్రామీణ బంద్, పారిశ్రామిక బంద్‌కు పిలుపునివ్వడం జరిగిందన్నారు. ఈ బంద్‌కు సహకరించి విజయవంతం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో సీఐటీయూ జిల్లా కార్యదర్శి బసవరాజు, ఏఐటీయూసీ జిల్లా కార్యదర్శి నందం, బిఆర్టియు జిల్లా కార్యదర్శి వీరేశం పాల్గొన్నారు.

రేవంత్ రెడ్డిపై అనుచిత వ్యాఖ్యలు చేస్తే ఊరుకునేది లేదు





నవ తెలంగాణ-నర్సాపూర్

రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిపై అనుచిత వ్యాఖ్యలు చేస్తే ఊరుకునేది లేదని, బీఆర్ఎస్ మాజీ ఎమ్మెల్యే బాల్క సుమన్ ఖబర్దార్ అంటూ కాంగ్రెస్ నాయకులు ఆగ్రహం వ్యక్తం చేశారు. బుధవారం సీఎం రేవంత్ రెడ్డిపై బీఆర్ఎస్ మాజీ ఎమ్మెల్యే బాల్క సుమన్ చేసిన అనుచిత వ్యాఖ్యలకు నిరసనగా మెదక్ జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు ఆంజనేయులు గౌడ్, నర్సాపూర్ నియోజకవర్గ ఇన్చార్జి ఆవుల రాజిరెడ్డి, టీపీసీసీ రాష్ట్ర నాయకులు సోమన్నగారి రవీందర్ రెడ్డిల ఆధ్వర్యంలో నర్సాపూర్ అంబేద్కర్ చౌరస్తాలో బాల్క సుమన్ దిష్టిబొమ్మ (ప్లెక్సీ)ని దగ్ధం చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిని బీఆర్ఎస్ నాయకులు ఇలాంటి అనుచిత వ్యాఖ్యలు చేయడం వారి దిగజారుడు తనానికి నిదర్శనమన్నారు. ఇటువంటి వ్యాఖ్యలు చేస్తే ఊరుకునేది లేదని హెచ్చరించారు. ఈ మేరకు మీడియాలో వచ్చిన వార్తలను సుమోటాగా తీసుకొని నర్సాపూర్ పోలీస్ స్టేషన్లో కేసు నమోదు చేయడం జరిగిందని తెలిపారు. కాంగ్రెస్ ప్రభుత్వ ప్రజాపాలనపై విమర్శలు చేస్తే సహించేది లేదని వారు హెచ్చరించారు. బాల్క సుమన్ వెంటనే ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి బహిరంగ క్షమాపణ చెప్పాలని వారు డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో టిపిసిసి రాష్ట్ర నాయకురాలు సుహాసిని రెడ్డి, శేష సాయి రెడ్డి, సుధీర్ రెడ్డి, కరుణాకర్ రెడ్డి, ఎంపీపీ జ్యోతి సురేష్ నాయక్, మాజీ జెడ్పిటిసి శ్రీనివాస్ గుప్తా, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు రిజ్వాన్, మండల కాంగ్రెస్ అధ్యక్షులు మల్లేశం, నర్సాపూర్ పట్టణ వర్కింగ్ ప్రెసిడెంట్ రషీద్, మండల మైనార్టీ సెల్ అధ్యక్షులు అజ్మత్, శివంపేట మండల యూత్ కాంగ్రెస్ ఉపాధ్యక్షుడు నరసింహ చారి, సీనియర్ నాయకులు మలేష్ యాదవ్, శ్రీశైలం యాదవ్, కౌడిపల్లి ఎన్ఎస్‌యుఐ మండల అధ్యక్షులు నవీన్ యాదవ్, నాయకులు, కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.

జాతీయస్థాయి క్యారమ్స్ పోటీలకు ఎంపికైన ఎంపివో

నవతెలంగాణ-మెదక్



జాతీయస్థాయి ఆల్ ఇండియా సివిల్ సర్వీసెస్ క్యారమ్స్ పోటీలకు మెదక్ జిల్లా మనోహరబాద్ మండల పంచాయతీ అధికారి ఎంపికైనట్లు జిల్లా యువజన, క్రీడల శాఖ అధికారి నాగరాజ్ తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రతి ఏటా ఆల్ ఇండియా సివిల్ సర్వీసెస్ క్రీడా పోటీలను నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఇందులో భాగంగానే గత జులై నెలలో జరిగిన జిల్లా స్థాయి క్యారమ్స్ పోటీలలో మనోహరాబాద్ మండల పంచాయతీ అధికారి ఎన్. సతీష్ ఉత్తమ ప్రతిభ కనబరిచి మొదటి స్థానంలో నిలిచినట్లు తెలిపారు. ఆ తరువాత ఆగస్టు నెలలో హైదరాబాదులో జరిగిన రాష్ట్రస్థాయి పోటీలలో పాల్గొని మూడో స్థానంలో నిలిచి జాతీయస్థాయికి ఎంపికైనట్లు తెలిపారు. ఈ నెల 10 నుంచి 15వ తేదీ వరకు బీహార్ రాష్ట్రంలోని పాట్నా, పాటలీపుత్ర స్పోర్ట్స్ కాంప్లెక్స్ జరిగే జాతీయస్థాయి ఆల్ ఇండియా సివిల్ సర్వీసెస్ క్యారమ్స్ పోటీల్లో పాల్గొననున్నట్లు తెలిపారు. రాష్ట్ర వ్యాప్తంగా వివిధ జిల్లాల నుంచి మొత్తం 14 మంది క్రీడాకారులు ఈ పోటీల్లో ప్రాతినిధ్యం వహిస్తున్నారన్నారు. జాతీయ స్థాయికి ఎంపికైన మండలం పంచాయతీ అధికారి సతీష్‌ను జిల్లా కలెక్టర్ రాజర్షి షా, డిపిఓ సాయిబాబా అభినందించారు.

శానిటేషన్ స్పెషల్ డ్రైవ్‌లో భాగంగా గ్రామ సభల నిర్వహణ



నవతెలంగాణ-నార్సింగి

జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు మండల పరిధిలోని వల్లూరు, జప్తి శివనూర్ గ్రామాలలో శానిటేషన్ స్పెషల్ డ్రైవ్‌లో భాగంగా బుధవారం గ్రామ సభలను నిర్వహించారు. వల్లూరులో ఎంపిపి సబితా రవీందర్ అధ్యక్షతన జరిగిన కార్యక్రమంలో ప్రత్యేక అధికారి, తహసీల్దార్ షేక్ కరీం సమక్షంలో గ్రామ సభ నిర్వహించారు. ఈ సందర్భంగా సబిత మీడియాతో మాట్లాడుతూ మెదక్ జిల్లా కలెక్టర్ రాజర్షి షా ఆదేశానుసారం శానిటేషన్ స్పెషల్ డ్రైవ్‌లో భాగంగా గ్రామ సభ నిర్వహించడం జరిగిందన్నారు. ఈ సందర్భంగా పారిశుధ్య సమస్యలు, పలు అంశాలపై చర్చించారు. వల్లూరులో జరిగిన కార్యక్రమంలో సబిత, షేక్ కరీంలతో పాటు పంచాయితీ కార్యదర్శి అంజిరెడ్డి, ఆశా వర్కర్లు, ప్రధాన ఉపాధ్యాయుడు, ఐకేపీ సీసీ సుల్తానా, గ్రామ ప్రజలు పాల్గొన్నారు. జప్తి శివునూర్‌లో వైస్ ఎంపిపి సుజాత శంకర్, గ్రామ ప్రత్యేక అధికారి మండల వ్యవసాయ అధికారి మెంగని యాదగిరిలు గ్రామ సభ నిర్వహించి పారిశుధ్యం, మొదలగు అంశాలపై చర్చించారు. ఈ కార్యక్రమంలో సుజాత, యాదగిరి, పంచాయితీ కార్యదర్శి గంగి రెడ్డి రాజు, అంగన్వాడీ అధికారులు లక్ష్మి, రేఖ, ఉపాధి హామీ పథకం ఫీల్డ్ అసిస్టెంట్ బాలమని, ఐకేపీ అధికారులు మధు లావణ్య, ఆశా వర్కర్లు పోచమ్మ, విజయమ్మ తదితరులు పాల్గొన్నారు.

నులి పురుగుల నివారణపైన అవగాహన



నవతెలంగాణ-జగదేవపూర్

మండల కేంద్రంలోని ఎంపంపీ కార్యాలయంలో నులి పురుగుల నివారణపైన ప్రత్యేక అధికారులకు అవగాహన కల్పించారు. మెడికల్ టాస్క్ పోర్స్ చైర్మన్ ఎంపీపీ బాలేశం గౌడ్, అధ్యక్షతన ఎంపీడీఓ పట్టాభి రామారావు, డాక్టర్ అఖిల ఆధ్వర్యంలో అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఈ నెల 12వ తేదిన నులి పురుగుల దినోత్సవాన్ని నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ప్రతి గ్రామ పంచాయతీలో పాఠశాలల్లో ప్రతి ఒక్కరికి నులిపురుగుల నివారణ మాత్రలు అందేవిదంగా చూడాలన్నారు. ఈ కార్యక్రమంలో మండల వ్యవసాయ అధికారి వసంత రావు, ఐసీడీస్ సూపర్ వైజర్ సునీత, తీగుల్ డాక్టర్ రాజశేఖర్ జగదేవపూర్ ప్రాథమిక వైద్య సిబ్బంది జితేందర్ రెడ్డి తదితరులు ఉన్నారు.

గాగిల్లాపూర్ పాఠశాలలో స్వయంపాలన



నవతెలంగాణ-మద్దూరు

మండలంలోని గాగిల్లాపూర్ ప్రాథమిక ఉన్నత పాఠశాలలో బుధవారం స్వయం సపరిపాలన దినోత్సవం నిర్వహించారు. ఈ సందర్భంగా మండల విద్యాశాఖ అధికారిగా యామ సాత్విక్, ప్రధానోపాధ్యాయులుగా నారదాసు భవాని, ఉపాధ్యాయులుగా వ్యవహరించారు. పాఠశాల ప్రధానోపాధ్యాయుడు గుడిసె అంజయ్య అధ్యక్షతన ఏర్పాటు చేసిన సమావేశంలో విద్యార్థులు తమ తమ అనుభవాలను పంచుకున్నారు. అనంతరం 26 జనవరి సందర్భంగా నిర్వహించిన ఆటల పోటీలలో విజేతలుగా నిలిచిన విద్యార్థులకు బహుమతులను అందజేశారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు స్వర్ణ కుమార్, బూరుగు కనకయ్య, నరసింహులు, ప్రేమ్ కుమార్, ఆంజనేయులు, సరళ, సుహాసిని, అనురాధ, సరోజినీ దేవి, పాల్గొన్నారు.

గ్రామాలలో ప్రత్యేక గ్రామసభలు



నవ తెలంగాణ-నిజాంపేట

మండలంలోని గ్రామాలలో గ్రామాల ఇన్చార్జి అధికారులతో శానిటేషన్‌పై ప్రత్యేక గ్రామసభలను బుధవారం నిర్వహించారు. మండల కేంద్రంలోని గ్రామపంచాయతీ కార్యాలయంలో తహసిల్దార్ సురేష్ కుమార్, చల్మెడ గ్రామంలో ఎంపీడీవో జగదీశ్వర్ చారి, నంద గోకుల్‌లో వెటర్నరీ డాక్టర్ సుధాకర్ దేశ్ముఖ్ ఆధ్వర్యంలో గ్రామసభలు నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఫిబ్రవరి 7వ తేదీ నుంచి 15వ తేదీ వరకు శానిటేషన్ కార్యక్రమాలు నిర్వహించడం జరుగుతుందన్నారు. డ్రైనేజీలను శుభ్రం చేయడం, రోడ్ల పరిశుభ్రత, తాగునీటిపై కార్యక్రమాలు చేపట్టడం జరుగుతుందన్నారు. 10 రోజుల వరకు ప్రతిరోజు ఒక కార్యక్రమం చేపట్టడం జరుగుతుందని తెలిపారు. ఈ కార్యక్రమాలలో గ్రామ కార్యదర్శి నర్సింలు, అంగన్వాడీ టీచర్లు అరుణశ్రీ , సుగుణ, దుర్గేశ్వరి, మణెమ్మ, రేణుక, ఏఎన్ఎం బాలమణి, ఆశా వర్కర్ బాలమణి, చల్మేడ మాజీ సర్పంచ్ నరసింహారెడ్డి, గ్రామ కార్యదర్శి నరసింహ రెడ్డి, కే వెంకటాపూర్ మాజీ సర్పంచ్ అనిల్ కుమార్, గ్రామస్తులు పాల్గొన్నారు.

జాతీయస్థాయి పోటీలకు సెయింట్ ఆంథోనీ విద్యార్థి



నవతెలంగాణ-సంగారెడ్డి

కరీంనగర్ లో జరిగిన స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ రాష్ట్రస్థాయి వెయిట్ లిఫ్టింగ్ పోటీల్లో సెయింట్ ఆంథోనీ విద్యాసంస్థ విద్యార్థి ఈ.చరణ్ తేజ్ గౌడ్, రాష్ట్రస్థాయిలో ప్రథమ స్థానంలో నిలిచి జాతీయ స్థాయికి ఎంపికయ్యారు.. బీహార్ లో జరిగే వెయిట్ లిఫ్టింగ్‌లో జాతీయ స్థాయికి ఎంపిక కావడం ఎంతో గర్వ కారణమని సెయింట్ ఆంథోనిస్ విద్యాసంస్థల డైరెక్టర్ ఈ సాల్మన్ రెడ్డి అన్నారు. జాతీయస్థాయిలో పదమస్థానం రావాలని ఆకాంక్షించారు. విద్యార్థికి అభినందించారు. అభినందించిన వారిలో పాఠశాల ప్రిన్సిపల్ కర్ణాకర్ రెడ్డి, అకాడమిక్ డైరెక్టర్ విజయకుమార్ రెడ్డి, వైస్ ప్రిన్సిపాల్ అరుణ రెడ్డి, వ్యాయామ ఉపాధ్యాయులు, అధ్యాపక బృందం ఉన్నారు.

సీసీ రోడ్ల నిర్మాణంపై గ్రామసభ



నవతెలంగాణ-హుస్నాబాద్ రూరల్

హుస్నాబాద్ మండలంలో పందిల్ల గ్రామానికి సీసీ రోడ్ల నిర్మాణం కోసం ప్రత్యేక అధికారి, తహశీల్దార్ రవీందర్ రెడ్డి బుధవారం గ్రామ సభ నిర్వహించారు. ఈజీఎస్ పథకంలో మంజూరైన రూ 20 లక్షలతో చేపట్టే పనుల విషయమై చర్చించేందుకు గ్రామసభ నిర్వహించారు. గ్రామంలో ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా చూస్తామని తహశీల్దార్ పేర్కొన్నారు. పంచాయతీ కార్యదర్శి సిబ్బందితో గ్రామంలో ఎప్పటికప్పుడు పనుల పర్యవేక్షణ చేపడుతున్నట్లు తెలిపారు. గ్రామ అభివృద్ధిలో ఎలాంటి నిర్లక్ష్యం చేయకుండా పనుల తీరును కొనసాగిస్తున్నామన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీటీసీ జయలక్ష్మి పంచాయతీ కార్యదర్శి శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

గృహజ్యోతిపై సూచనలు చేసిన సీజీఎం



నవ తెలంగాణ-సిద్దిపేట

రాష్ట్ర ప్రభుత్వ పథకాల గ్యారెంటీల అమలు నిమిత్తం గృహజ్యోతి అమలు కోసం సూచనలు ఇవ్వడం జరిగిందని సిజీఎం రంగనాథ రాయ్ తెలిపారు. బుధవారం పట్టణంలో క్షేత్రస్థాయిలో లోకల్ విద్యుత్ సిబ్బందితో కలిసి పర్యటించారు. టిఎస్ఎస్‌పిడిసిఎల్ సీఎండీ ఆదేశాల మేరకు వినియోగదారులకు, లబ్ధిదారులకు, విద్యుత్ సిబ్బందికి తగు సూచనలు చేశారు. రేషన్ కార్డు, ఆధార్ కార్డు, మొబైల్ నెంబరు నమోదు చేసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఇంచార్జ్ ఎస్ఈ మహేష్, విద్యుత్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

మృతుడి కుటుంబ సభ్యులకు బీమా చెక్కు అందజేత



నవతెలంగాణ-వర్గల్

మండలంలోని దండుపల్లి గ్రామానికి చెందిన టెంకంపేట నర్సింలు గత కొన్ని రోజుల క్రితం ప్రమాదవశాత్తు విద్యుత్ షాక్‌కు గురై చనిపోయారు. మృతుడికి బీఆర్ఎస్ పార్టీ సభ్యత్వం ఉన్నందున బీఆర్ఎస్ పార్టీ ప్రమాద బీమా నుంచి మంజూరైన రూ.2 లక్షల చెక్కును మృతుని భార్య స్వరూపకు మాజీ ఎఫ్‌డిసి చైర్మన్ వంటేరు ప్రతాప్ రెడ్డి అందజేశారు. ఈ సందర్భంగా వంటేరు ప్రతాప్ రెడ్డి మాట్లాడుతూ దేశంలో ఎక్కడ లేని విధంగా కార్యకర్తల కుటుంబాలను ఆదుకోవడానికి మాజీ సీఎం కేసీఆర్ ప్రమాద బీమా సౌకర్యాన్ని కల్పించారన్నారు. కార్యకర్తలే బీఆర్ఎస్ పార్టీకి పట్టుకొమ్మలన్నారు. కార్యకర్తలు ఎవరు అధైర్య పడవద్దన్నారు. ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షుడు వెంకటరెడ్డి, ఎంపీపీ లతా రమేష్ గౌడ్, పిఎసిఎస్ చైర్మన్ రామకృష్ణారెడ్డి, సిద్దిపేట జిల్లా యువజన అధ్యక్షుడు నాగరాజు, గ్రామ మాజీ సర్పంచ్ రాములు, మార్కెట్ కమిటీ డైరెక్టర్ రాములు, గ్రామ కమిటీ అధ్యక్షుడు మల్లేశం, ఆత్మ కమిటీ డైరెక్టర్ రవీందర్ రెడ్డి తదితరులున్నారు.

గ్రామాలలో పారిశుద్ధ్య పనులు



నవ తెలంగాణ-మద్దూరు

తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ప్రత్యేక పారిశుద్ధ్య కార్యక్రమాలలో భాగంగా బుధవారం పారిశుద్ధ్య పనులను చేపట్టారు. మండలంలోని మద్దూరు, లద్నూర్, రేబర్తి, మర్మముల, సలాక్ పూర్, ధర్మారం, వంగపల్లి, గ్రామాలలో స్పెషల్ ఆఫీసర్లు తహసిల్దార్ అనంతరెడ్డి, ఎంపీడీవో శ్రీనివాస్, సూపరింటెండెంట్ శ్రీనివాస్ రెడ్డిల ఆధ్వర్యంలో గ్రామాలలో పారిశుద్ధ్య పనులను చేపట్టారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గ్రామాలలో పారిశుద్ధ్య పనులను వేగవంతం చేయాలని, ఎక్కడ మురుగు నీరు ఉండకుండా చూడాలన్నారు. చెత్తాచెదారం లేకుండా గ్రామాలు పరిశుభ్రంగా ఉండేలా చూడాలని పంచాయతీ కార్యదర్శులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శులు మాధవ్ జాదవ్, గద్ద వెంకటేశ్వర్లు, శ్రీనివాస్, కిరణ్ కుమార్, తదితరులు పాల్గొన్నారు.

నాటక పోటీలలో వెంకట్రావుపేట ద్వితీయ స్థానం



నవతెలంగాణ-తొగుట

జిల్లా స్థాయిలో స్వచ్ఛ బడి నాటక పోటీలలో వెంకట్రావు పేట ద్వితీయ స్థానం సాధించిందని ప్రధానోపాధ్యాయులు నయీమా కౌసర్ తెలిపారు. బుధవారం ఆమె విలేకరులతో మాట్లాడుతూ జిల్లా కేంద్రం సిద్దిపేటలో జరిగిన స్వచ్ఛబడి నాటక పోటీ కార్యక్రమంలో భాగంగా ప్లాస్టిక్ వలన నష్టాలు, నాటక పోటీలు నిర్వహించారన్నారు. ఈ నాటక పోటీలలో వెంకట్రావుపేట జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల సింగిల్ యూస్ ప్లాస్టిక్ నాటక ప్రదర్శన ద్వితీయ స్థానం సాధించిందని హర్షం వ్యక్తం చేశారు. ఈ నాటక కార్యక్రమంలో విద్యార్థులు శ్రీకాంత్, ఐశ్వర్య, అశ్విత, యశ్వంత్, నవీన్ అద్భుతమైన ప్రదర్శనను కనపర్చారన్నారు. సహకరించిన ఉపాధ్యాయ బృందానికి, విద్యార్థులకు ప్రధానోపాధ్యాయురాలు అభినందనలు తెలిపారు.

మున్సిపల్ కార్మికులను పర్మినెంట్ చేయాలి

- మున్సిపల్ కమిషనర్‌కు సమ్మె నోటీసు అందజేత
- సీఐటీయూ జిల్లా అధ్యక్షులు సందబోయిన ఎల్లయ్య

నవతెలంగాణ-గజ్వేల్

మున్సిపల్ కాంట్రాక్టు అవుట్‌సోర్సింగ్ ఎస్ఎంఆర్ కార్మికులందరిని పర్మినెంట్ చేయాలని, ప్రతి నెల ప్రభుత్వం నిధుల నుంచి జీతాలు ఇవ్వాలని సీఐటీయూ సిద్దిపేట జిల్లా అధ్యక్షులు సందబోయిన ఎల్లయ్య ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. బుధవారం స్థానిక మున్సిపల్ కార్యాలయంలో కమిషనర్‌కు వినతి పత్రం అందించారు. మున్సిపల్ ఎంప్లాయిస్ అండ్ వర్కర్స్ యూనియన్ (సీఐటీయూ) ఆధ్వర్యంలో ఈ నెల 16వ తేదీన దేశవ్యాప్తంగా నిర్వహించే సమ్మెలో భాగంగా గజ్వేల్ ప్రజ్ఞాపూర్ మున్సిపల్ పరిధిలో కార్మికులు కమిషనర్ విద్యాధర్‌కు సమ్మె నోటీసు అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆంధ్రప్రదేశ్ మాదిరిగా మున్సిపల్ కార్మికులందరికీ రూ.24,500 వేతనం అమలు చేయాలని, రూ.25 లక్షల ప్రమాద బీమా సౌకర్యం కల్పించాలని కోరారు. కార్మికుల కుటుంబాలకు ప్రత్యేక స్కాలర్షిప్ సౌకర్యం కల్పించి కుటుంబాలను ఆదుకోవాలని విజ్ఞప్తి చేశారు. ప్రజల శ్రేయస్సుకోసం అనారోగ్యాల బారిన పడిన మురికి కాలువలు రోడ్లు శుభ్రం చేస్తున్న కార్మికులందరికీ డబల్ బెడ్ రూమ్ ఇండ్లు ఇవ్వాలని డిమాండ్ చేశారు. కార్మికులందరికీ డ్రెస్సులు సబ్బులు నూనెలు ఇవ్వాలని కోరారు. ఈ కార్యక్రమంలో సీఐటీయూ జిల్లా కమిటీ సభ్యులు రంగారెడ్డి, యూనియన్ అధ్యక్షులు సంగపురం యాదగిరి, ప్రధాన కార్యదర్శి బచ్చలి కుమార్, యూనియన్ నాయకులు కృష్ణ వై యాదగిరి, ఏ యాదగిరి, డి కుమార్, వినోద్, సురేందర్ శ్రీకాంత్ తదితరులు పాల్గొన్నారు.



దళిత బంధు సాధనకు రూ.500

దళిత బంధు సాధన సమితి పేరున పలువురి నిర్ణయం
'నవతెలంగాణ' వార్తపై మళ్లగుల్లాలు

నవతెలంగాణ-బెజ్జంకి

'ప్రయాణ ప్రాంగణంలో పంచాయతీలు' అనే శీర్షికతో 'నవతెలంగాణ' దినపత్రికలో బుధవారం వార్త ప్రచురితమైంది. ప్రయాణీకుల సౌకర్యార్థం ఆర్టీసీ అధికారులు ప్రయాణ ప్రాంగణాన్ని సుందరీకరణ చేసినా పంచాయతీల పేరుతో పలువురు ప్రయాణ ప్రాంగణంలో తిష్ట వేస్తుండడంతో ప్రయాణీకులు వినియోగించుకునే వీలు లేకుండా పోతోంది. ఆర్టీసీ అధికారులు సత్వర చర్యలు చేపట్టి పూర్తి స్థాయిలో ప్రయాణీకులకు వినియోగంలోకి తీసుకురావాలనే సదుద్దేశ్యంతో వార్తను ప్రచురించింది. గత ప్రభుత్వంలో దళిత బంధు లబ్ధిదారులుగా ఎంపికైనా వారిలో ఒకరు స్పందించి సామాజిక మాధ్యమంలో వార్తను వైరల్ చేశారు. దళిత బంధు సాధన సమితి పేరున ఏర్పాటు చేసుకున్న పలువురు కమిటీ సభ్యులు ప్రయాణ ప్రాంగణంలో సమావేశం ఏర్పర్చుకుని దళిత బంధు సాధనే లక్ష్యంగా కార్యాచరణ రూపొందించుకున్నామని.. ప్రభుత్వంపై పోరాటాల కోసం ఎంపికైన ప్రతి లబ్ధిదారుడు రూ.500 వెచ్చించాలని నిర్ణయించుకున్నట్టు దళిత బంధు సాధన సమితిలోని సభ్యుడు తెలిపారు. గత ప్రభుత్వం అమలు చేసిన దళిత బంధు పథకం కాంగ్రెస్ ప్రభుత్వం అమలు చేస్తుందా లేదా అనేది స్పష్టత కరువైందన్నారు. లబ్ధిదారులుగా ఎంపికైన వారు పోరాటాలు చేసి ఏ విధంగానైనా దళిత బంధు సాధించుకోవాలనే ఉద్దేశ్యంతో ప్రణాళికలు రూపొందించుకోవడం విశేషం.

ఘనంగా రమాబాయి అంబేద్కర్ జయంతి వేడుకలు



నవతెలంగాణ-చేర్యాల

రమాబాయి అంబేద్కర్ 126వ జయంతి సందర్భంగా బుధవారం జాతీయ మాల మహానాడు ఆధ్వర్యంలో చేర్యాల పట్టణ కేంద్రంలోని అంబేద్కర్ విగ్రహం వద్ద ఏర్పాటు చేసిన రమాబాయి చిత్రపటానికి పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా జాతీయ మాల మహానాడు రాష్ట్ర కార్యదర్శి బుట్టి సత్యనారాయణ మాట్లాడుతూ రమాబాయి అతి చిన్న వయస్సులో అంబేద్కర్‌ను వివాహమాడి ఐదుగురు పిల్లలకు జన్మనిచ్చారన్నారు. అంబేద్కర్ చదువు నిమిత్తం విదేశాల్లో ఉండగా వారి పిల్లల ఆరోగ్యం బాగాలేక చనిపోతున్నా రూపాయి రూపాయి పోగుచేసుకున్న డబ్బులను అంబేద్కర్ చదువులకోసం డబ్బులు పంపించారని తెలిపారు. అంబేద్కర్‌ను చదివించి ఈ దేశానికి రాజ్యాంగం రాసే మహనీయున్ని తయారు చేశారని కొనియాడారు. ఈ కార్యక్రమంలో మాల మహానాడు జిల్లా కార్యదర్శి కమలాపురం కిష్టయ్య, చేర్యాల పట్టణ అధ్యక్షులు పుట్ట రాజు, విశ్రాంత ఉద్యోగులు పుట్ట యాదయ్య, బుట్టి బాలయ్య, యూత్ నియోజకవర్గ ఇంచార్జి భాస్కర్, పుట్ట ఐలయ్య, మంగ యాదగిరి, అనమల శేఖర్, కల్లాటి రాజేష్, కుమార్ పాల్గొన్నారు.

పారిశుధ్య కార్యక్రమంపై ప్రత్యేక శ్రద్ధ అవసరం



నవతెలంగాణ-జగదేవపూర్

జగదేవపూర్ గ్రామ ప్రత్యేక అధికారి వేదవతి గ్రామంలో పర్యటించి పారిశుద్ధ పనులను పర్యవేక్షించారు. ప్లాస్టిక్ ఎక్కడెక్కడ ఉన్నాయో గుర్తించి తొలగించుటకు ప్రణాళికలు రూపొందించారు. ప్లాస్టిక్ వినియోగం మంచిది కాదని హోటల్ నిర్వాహకులకు వివరించారు. ప్లాస్టిక్ గ్లాసులు వాడితే చట్టపరమైన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. అలాగే వర్తక వ్యాపార దుకాణదారులతో గురువారం మధ్యాహ్నం 12:30 గంటలకు సమావేశం ఏర్పాటు చేసి ప్లాస్టిక్ వినియోగం లేకుండా చూడడం, షాపుల ముందు చెత్త డబ్బాలు ఏర్పాటు చేసుకొని గ్రామపంచాయతీ ట్రాక్టర్‌కు అందించాలను సూచించనున్నట్లు తెలిపారు. మహిళా సమాఖ్య సభ్యులకు వారి ఇంటి ముందు చెత్త, పిచ్చి మొక్కలు లేకుండా చేసుకోవాలని సూచనలు చేశారు. ఈ కార్యక్రమంలో ఎంపిటిసి కవిత శ్రీనివాస్ రెడ్డి, తాజా మాజీ సర్పంచ్ లక్ష్మి శ్రీనివాస్ రెడ్డి, తాజా మాజీ ఉపసర్పంచ్ బింగి మల్లేశం కో ఆప్షన్ సభ్యులు, పంచాయతీ కార్యదర్శి హరి ప్రసాద్ కంప్యూటర్ ఆపరేటర్ మారెడ్డి గ్రామపంచాయతీ సిబ్బంది పాల్గొన్నారు.

గుండాయిజంతో రాజకీయాలు చేయాలనుకుంటున్నావా

మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ మాదాసు శ్రీనివాస్



నవతెలంగాణ-గజ్వేల్

పైసలున్నాయనే అహంకారంతో గుండాయిజాన్ని అడ్డుపెట్టుకొని సిద్దిపేట మీదకు మైనంపల్లి దండయాత్రకు వచ్చాడని గజ్వెల్ మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ మాదాసు శ్రీనివాస్ అన్నారు. బుధవారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ రాజకీయాల్లో ప్రజల విశ్వాసం పొందితేనే నాయకులుగా నిలబడగలుగుతారన్నారు. కాని ఇట్లా విద్వేషాన్ని నింపుకొని దండయాత్ర చేస్తే ప్రజలు సహించరన్నారు. మైనంపల్లి హన్మానంతరావు పనితనానికి, గుండాయిజానికి మల్కాజ్‌గిరి ప్రజలే ఓడించి బుద్ధి చెప్పారన్నారు. తెలంగాణ ఉద్యమ కాలంలో కూడా సమైక్యవాదాన్ని సమర్థించి ఉద్యమకారుల మీద దాడులు చేసిన చరిత్రను సిద్దిపేట జిల్లా ప్రజలు ఇంకా మరిచి పోలేదన్నారు. మైనంపల్లి చరిత్ర ఏమిటో అందరికీ తెలుసని పదవుల కోసం ఎంతటికైనా దిగజారే వ్యక్తి మైనంపల్లి అన్నారు. ఒకనాడు పదవి కోసం తనకంటే చిన్న వాడైన కేటీఆర్ కాళ్ళు మొక్కిన మైనంపల్లి నేడు కేసీఆర్ మీద వారి కుటుంబసభ్యుల మీద నోటికి ఎంతోస్తే అంత మాట్లాడడం తగదన్నారు. కార్ల ర్యాలీలతో కిరాయి కార్యకర్తలతో ఎన్ని దండయాత్రలు చేసినా ప్రజలకు దగ్గరగా పనిచేసి వాళ్ళ హృదయాల్లో స్థానం పొందిన హరీష్ రావు లాంటి ప్రజా నాయకున్ని ఎన్నటికీ చేరిపివేయలేరన్నారు. అత్యంత ప్రజాధరణ కలిగి అనునిత్యం ప్రజలతో మమేకమై నిజాయితీగా నిబద్ధతతో పార్టీని, ప్రజలను నమ్ముకొని పనిచేసే హరీష్ రావు లాంటి ప్రజానాయకునితో దమ్ముంటే ప్రజా సేవలో పోటీ పడాలన్నారు. కానీ ఇటువంటి పిట్ట బెదిరింపులతో హంగామా చేస్తే హరీష్ రావుని ఏమీ చేయలేరన్నారు. తెలంగాణ మొత్తం అభిమానించే అర్ధరాత్రి ఆపదలో ఉన్నా స్పందించే హరీష్ రావుపై మరోసారి అవాకులు చేవాకులు పేలితే ఊరుకోమని హెచ్చరించారు.

పదవ తరగతిలో వంద శాతం ఉత్తీర్ణత సాధించాలి



డీఈవో శ్రీనివాస్ రెడ్డి

నవతెలంగాణ-మిరుదొడ్డి

పదవ తరగతి పరీక్షల్లో ప్రతి ఒక్కరు వంద శాతం ఉత్తీర్ణత సాధించాలని డీఈవో శ్రీనివాస్ రెడ్డి సూచించారు. మిరుదొడ్డి మండల కేంద్రంలోని మోడల్ స్కూల్లో దుబ్బాక నియోజకవర్గ స్థాయి సమావేశం నిర్వహించారు. ఈ సమావేశానికి ముఖ్యఅతిథిగా డిఇఓ శ్రీనివాసరెడ్డి పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యార్థుల భవిష్యత్తును దృష్టిలో పెట్టుకొని ఉపాధ్యాయులు మెరుగైన విద్యా బోధన చేయాలని సూచించారు. విద్యార్థుల పట్ల ఉపాధ్యాయులు నిర్లక్ష్యంగా వ్యవహరించవద్దన్నారు. రాబోయే పదో తరగతి పరీక్షల్లో విద్యార్థులు ఉత్తమ ఫలితాలు సాధించే విధంగా విద్యాబోధన చేయాలన్నారు. ప్రభుత్వ పాఠశాలలో ఉన్న విద్యార్థులు వందశాతం ఉత్తీర్ణత సాధించే విధంగా ప్రణాళిక సిద్ధం చేసుకోవాలన్నారు. నిర్లక్ష్యంగా వ్యవహరించే ఉపాధ్యాయుల పట్ల చర్యలు తప్పవని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో ఎంఈఓ ప్రభుదాస్, కాంప్లెక్స్ హెడ్మాస్టర్లు ప్రవీణ్ ప్రభుదాస్‌తోపాటు పలువురు ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

ప్రభుత్వ పాఠశాలలో స్వపరిపాలన దినోత్సవం



నవతెలంగాణ-సిద్దిపేట

పట్టణంలోని ప్రభుత్వ నూతన ఉన్నత పాఠశాలలో స్వపరిపాలన దినోత్సవాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా పాఠశాల ప్రధానోపాధ్యాయులు విజయ్ కుమార్ మాట్లాడుతూ ఉపాధ్యాయ వృత్తి సమాజంలో విలువలతో కూడిన వృత్తి అని అన్నారు. ఈ వృత్తిని స్వీకరించడానికి విద్యార్థులు సిద్ధంగా ఉండాలన్నారు. సమాజంలో ఆదర్శవంతంగా జీవించడానికి ఉపాధ్యాయ వృత్తిని ఎన్నుకొని, స్పూర్తిగా తీసుకొని ముందుకెళ్లాలన్నారు. డీఈఓగా ధనుష్, డిప్యూటీ డిఓవోగా అంజలి, ప్రధానోపాధ్యాయులుగా ఐశ్వర్య, ఎంఈఓగా ఉదయ్ కిరణ్, ఉపాధ్యాయులుగా షారుక్, ప్రభాస్, నిశాంత్, జశ్వంత్, చరణ్, వినయ్, వినయ్ సూర్య, సందీప్, అభిరామ్, హనిప్రియ, శ్రావణి, మమత, సుగుణ పుష్ప, పల్లవి, నందిని, వాని, రేఖ, అఖిల, రెహమత్ బీ, అయేషా తదితరులు ఉపాధ్యాయులుగా వ్యవహరించారు. ప్రతిభ చూపిన విద్యార్థులకు ప్రధానోపాధ్యాయులు బహుమతులు అందజేశారు. ఉపాధ్యాయులు గీతాదేవి, జి. తిరుపతిరెడ్డి, వెంకటరమణ, శ్రీనివాస్, రవీందర్ రెడ్డి, శ్రీదేవి, కాత్యాయని, దుర్గయ్య, లతీఫ్, సంగీత, మేరాజ్ తదితరులు పాల్గొన్నారు.

9న ఉచిత కంటి వైద్య పరీక్షలు

నవతెలంగాణ-సిద్దిపేట: తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ రిటైర్డు ఉద్యోగుల సంఘం జిల్లా కమిటీ ఆధ్వర్యంలో రిటైర్డు ఉద్యోగులకు మెడ్విజిన్ కంటి ఆసుపత్రి హైదరాబాదు వారిచే ఉచిత కంటి వైద్య పరీక్షలు నిర్వహించనున్నట్లు సంఘం జిల్లా అధ్యక్షులు అమ్మన చంద్రారెడ్డి తెలిపారు. ఉదయం 10 గం.ల నుంచి స్థానిక రాష్ట్ర ప్రభుత్వ సంఘం (ఆర్టీవో కాంప్లెక్స్) కార్యాలయ ఆవరణలో ప్రభుత్వ పెన్షనర్లకు, వారి కుటుంబ సభ్యులకు ఉచిత కంటి వైద్య పరీక్షల శిబిరం ఉంటుందని తెలిపారు. కంటి పరీక్షలకు వచ్చేవారు తప్పక హెల్త్ కార్డు తీసుకొని రావాలని కోరారు.

9న ప్రతాపరుద్రుని " సింగరాయ జాతర"

ప్రకృతి పచ్చదన అందాల నడుమ, ఎతైన గుట్టలు, పక్షుల కిలకిల రావాలలో సింగరాయ జాతర



నవతెలంగాణ-కోహెడ

ప్రకృతికి పక్షులు పరవసించి మైమరిచిపోయే సోయగాల నడుమ, చెట్ల పచ్చని ఆకుల అందాల నడుమ ప్రతాపరుద్రుని సింగరాయ జాతర ఈ నెల 9వ తేదిన జరగనుంది. కోహెడ మండల కేంద్రానికి సమీపంలోని కూరెళ్ళ, తంగళ్ళపల్లి, గుండారెడ్డిపల్లి, బస్వాపూర్ గ్రామల శివారులో గల గుట్టల నడి బొడ్డుపై వెలసిన "శ్రీ లక్ష్మి నరసింహా స్వామి జాతర " జరుగుతుంది. చుట్టూ ఎతైన గుట్టలు తిరోక్క చెట్లు ఆ మధ్యలో పక్షుల కిలకిల రావాల నడుమ మోయతుమ్మెద వాగు సెలయేరు పారుతూ గల గల సవ్వడుల గల గాజుల బండ అనే కోనేటిలో భక్తులు స్నానం అచరించి కొండపై వెలసిన నరసింహుని దర్శించుకోని భక్తులు మొక్కులు చెల్లించుకుంటారు. గుడి వద్దకు చేరుకోవాలంటే పెద్ద పెద్ద బండ రాళ్ళను దాటుకుంటూ అరగంటకు పైగా కాలి నడుకన వెళ్ళాల్సిందే. చుట్టూ పెద్ద పెద్ద బండరాల్ల మధ్య గుహాలో కొలువైన ఆ దేవ దేవుడుని దర్శించుకోవాలంటే ఎంతటి వారైన తలవంచి వంగి లోనికి వెళ్ళి మొక్కులు చెల్లించుకోవాల్సిందే. కోహెడ మండలంలోని కూరెల్ల, తంగళ్ళపల్లి, బస్వాపూర్ గ్రామాల మధ్య గుట్టలో ఇరుకైన దారి నుంచి కొండ గుహాలో ఉండే స్వామి వారిని దర్శించుకోవడానికి ఎంత కష్టమైన భక్తులు వెనుకాడరు. జాతర మండలంలోని చుట్టూ నాలుగు గ్రామాలైన కూరెళ్ళ, తంగళ్ళపల్లి, గుండారెడ్డిపల్లి, బస్వాపూర్ గ్రామాల శివారులలో కేవలం ఉదయం సూర్యోదయం నుంచి సాయంత్రం సూర్యుడు అస్తమించే వరకు మాత్రమే జాతర జరుగుతుంది. చీకటి పడిందంటే చూద్దామంటే ఒక్క మనిషి కూడా కనిపించరు. చుట్టూ అత్యంత చెట్ల పొదలు, గుట్టలతో చిమ్మ చీకట్లు కమ్ముకుంటాయి.

జాతర జరిగే రోజు

ఈ జాతర ప్రతి యేడు పుశ్య బహుళ అమవాస్య రోజున జరుగుతుంది. ఈ జాతరకు చుట్టూ వరంగల్, కరీంనగర్, మెదక్, సిరిసిల్ల తదితర జిల్లాల నుండే కాక హైదరాబాద్, ముంబాయ్, బీవండి, షోలాపూర్ నుంచి భక్తులు అధిక సంఖ్యలో దర్శించుకుంటారు.

జాతర ప్రత్యేకత

ఇక్కడ మోయతుమ్మెద వాగు తూర్పు నుంచి పశ్చిమ వైపునకు పారుతుంది. వర్షకాలంలో కురిసిన వర్షపు నీరు గుట్టల పై నుంచి రకరకాల చెట్ల వేళ్ళను తాకుతూ పారి వాగులో కలుస్తాయి. ఆ నీటిలో స్నానం ఆచరిస్తే సర్వ రోగాలు పోతాయని భక్తుల ప్రగాడ నమ్మకం. జాతరకు వెళ్ళిన భక్తులు చిక్కుడు, వంకాయ, టమాట తదితర కూరగాయాలతో వంటలు చేసుకుని అక్కడే భోజనాలు చేయడం ఇక్కడి ప్రత్యేకత. ఇక్కడ నీరు స్వచ్ఛంగా ఉండి కొండ చరియలు చెట్ల వేళ్ళ మధ్య నుండి జాలువారే ఔషద నీరుగా ప్రసిద్ధి గాంచింది. జాతర రోజున ఇక్కడ స్నానం చెస్తే పాపాలు పోవడంతో పాటు, దీర్ఘ కాలికంగా ఉన్న గజ్జీ, తామెర, ఇతర చర్మవ్యాదులు సైతం నశిస్థాయని భక్తుల నమ్మకం. గుండము, గుహాచుట్టు వరకు పరమ పవిత్రమైనదిగా భక్తులు భావిస్తున్నారు. కరువు కాటకాలతో మిగతా ప్రాంతాలు తల్లడిల్లుతున్న సమయంలో కూడా ఈ నది చుట్టుప్రక్కల ప్రాంతాలు మాత్రం కళకళలాడుతుంటాయి. చుట్టు ప్రక్కాల గ్రామాల పశు పక్షాదులు ఈ నీటిని త్రాగి సేదతీర్చుకుంటాయి. ప్రకృతి రమణీయ క్షేత్రంలో భక్తులకు కనువిందు చెసే నృత్యాలు కనిపిస్తాయి. ఎతైన కొండలు లోతైన లోయలో గలగలపారే మోయతుమ్మెద మనసును పులకరింపచేస్తుంది.

జాతరకు పేరు ఇలా వచ్చింది

భారతీయ సంస్కృతి, సాంప్రదాయలు, దైవభక్తిని, ఆధ్యాత్మికతను చాటిచెప్పే ఈ జాతర కాకతీయ కాలం నుంచి జరుగుతుందని ప్రతీతి. 11,13 శతాబ్దాల మధ్య కాకతీయుల కాలంలో ప్రతాపరుద్రుడు అనే రాజు సింగరాయుడు అనే ఇంజనీరును ప్రాజెక్టును నిర్మించాలని అక్కడికి పంపించగా ఆయన అక్కడనే ఉండిపోయాడు. ఎతైన కొండలు, పచ్చని చెట్లు, గలగల పారే సెలయేరును చూసి ఆకర్షితుడై అక్కడే రాతి గుహలో లక్ష్మినరసింహస్వామిని ప్రతిష్టించాడని జాతర మాత్రం అతడి పేరునే ప్రతాపరుద్ర సింగరాయ జాతరగా పిలువబడుతుందని పూర్వికులు చెబుతుంటారు.

భక్తిపారవశ్యంలో ఉన్న భక్తులు ఒక్కరోజు జాతరలో కమ్మని సంఘీతం భజనాలు, పిల్లనగ్రోవి పాటలు, కిన్నర నృత్య గానాలపనాలు చేస్తున్న శబ్దాలు, వినిపిస్తున్న అనుభూతిని పొందుతారు. కనులవిందూ చెసే కావడి గుండ్లు ప్రకృతికి సన్నిహితంగా తీసుకెళ్తాయి. జాతరలో ప్రకృతి నుంచి ఉదారభృద్ధి, హృదయశుద్దీ, సౌందర్యాభిరుచి ఇనుమడించే మోయతుమ్మెద ఘూంకారం



పచ్చని లోయలు వనౌషధములకు నిలయమైన ఈ ప్రాంతం పర్యాటక కేంద్రంగా ఘోచరించి కోరిన వరాలు ఇచ్చే ప్రతాపరుద్ర సింగరాయ విశిష్టతను చెప్పడం నలవికాదు. సిద్దిపేట జిల్లాలో ఇదొక చారిత్రాక ప్రదేశంగా వెలుగొందుతున్న ప్రదేశం.

జాతరకు వెళ్ళెదారులు

జాతరకు వెళ్ళెందుకు సిద్దిపేట నుంచి రావాలంటే శనిగరం గ్రామం వరకు బస్సు మార్గం ద్వారా వచ్చి అక్కడి నుంచి ఆటోల ద్వారా సుమారు 8 కిలో మీటర్లు ప్రయాణం చేస్తే అక్కడికి చేరుకోవచ్చును. అలాగే కరీంనగర్ నుంచి వచ్చే వారికి కోహెడ వరకు బస్సులో వచ్చి కూరెళ్ళ మీదుగా జాతర స్థలం వరకు ఆటోలో ప్రయాణించవచ్చు. వరంగల్, హుస్నాబాద్, సిద్దిపేట నుంచి వచ్చే భక్తులు బస్వాపూర్ గ్రామం వరకు బస్సులో వచ్చి అక్కడి నుంచి కాలి నడుకన సుమారు 3 కిలో మీటర్లు నడిచి జాతరకు చేరుకోవచ్చును.

జాతర వివాదం

శ్రీ లక్ష్మి నరసింహాస్వామి జాతర జరిగే స్థల గర్భగుడి మా ఊరి సరిహద్దులో ఉంది అంటే మా ఊరిలో ఉందని కూరెళ్ళ, తంగళ్ళపల్లి గ్రామాల మధ్య వివాదం గత తొమ్మిది సంవత్సరాలుగా తలెత్తింది. దీంతో రెవెన్యూ శాఖ ఆధ్వర్యంలో పంచనామాలు, సర్వేలు చేసి పరిష్కరించేందుకు ప్రయత్నించినప్పటికి జాప్యంగానే మిగిలింది. దీంతో ఈ యేడు కూడ అధికారికంగానే సింగరాయ జాతరను నిర్వహిస్తున్నారు.

జాతరకు అన్ని ఏర్పాట్లు పూర్తి

జాతరలో ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు చోటు చేసుకోకుండా ఏసీపీ వాసాల సతీష్, సీఐ ఎర్రల కిరణ్, ఎస్సై సిహెచ్.తిరుపతి ఆధ్వర్యంలో పోలీసులు పెద్ద ఎత్తున బందోబస్తు ఏర్పాటు చేశారు. భక్తులకు ఎలాంటి అసౌకర్యాలు కలగకుండా చర్యలు తీసుకుంటున్నారు.

చిన్నాబాయ్ ధైర్యంగా ఉండు



నవతెలంగాణ-సిద్దిపేట

అపోలో ఆసుపత్రిలో ఇటీవల గుండె చికిత్స జరిగిన బీఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు, మాజీ మున్సిపల్ వైస్ చైర్మన్ పూజల వెంకటేశ్వర్ రావు (చిన్నా)ను మాజీ మంత్రి, ఎమ్మెల్యే హరీశ్ రావు బుధవారం పరామర్శించారు. వైద్యులను ఆరోగ్యపరిస్థితిని అడిగి తెలుసు కున్నారు. చిన్నా బాయ్ ధైర్యంగా ఉండు అని మనోధైర్యాన్ని కల్పించారు.

సైబర్ నేరాలపై అవగాహన



నవతెలంగాణ-బెజ్జంకి

సైబర్ నేరం జరిగిన 24 గంటల్లోపు 1930కు బాధితులు పిర్యాదు చేయాలని ఎస్ఐ నరేందర్ రెడ్డి సూచించారు. బుధవారం మండల కేంద్రంలోని గ్రామ పంచాయతీ కార్యాలయ అవరణ వద్ద ఎస్ఐ నరేందర్ రెడ్డి అధ్వర్యంలో పోలీసులు సైబర్ నేరాలు, తీసుకోవాల్సిన జాగ్రత్తలపై అవగాహన కల్పించారు. 24 గంటల్లోపు నమోదైన సైబర్ నేరాలపై పోలీసులు చాకచక్యంగా వ్యవహరించి న్యాయం చేయవచ్చునని ఎస్ఐ తెలిపారు. సైబర్ నేరగాళ్లు చేసే మోసాలకు గురవ్వకుండా తీసుకునే జాగ్రత్తలు,సైబర్ నేరాలకు గురైనవారు తీసుకునే విధివిధానాలు, డయల్ 1930 పిర్యాదు చేసే విధానంపై ఏఎస్ఐ శంకర్ రావు అవగాహన కల్పించారు. హెడ్ కానిస్టెబుల్ కనుకయ్య, పోలీసులు శ్రీనివాస్, రవి కుమార్, సంతోష్ రెడ్డి, బాల్ రాజ్, అంజయ్య, ప్రజలు హజరయ్యారు.

నిరుపేద కుటుంబానికి ఆర్థిక సాయం



నవతెలంగాణ-దౌల్తాబాద్

మండల పరిధిలోని దొమ్మాట గ్రామంలో బుధవారం అనారోగ్యంతో బాధపడుతు దేవిగారి మల్లవ్వ మరణించారు. ఆ విషయం తెలుసుకున్న దొమ్మాట ఎంపిటిసి లక్ష్మీ మోహన్ రావు, మండల యువజన అధ్యక్షులు నర్రా రాజేందర్‌లు మృతురాలి కుటుంబ సభ్యులను పరామర్శించిన ఆర్థిక సహాయం అందజేశారు. ఈ కార్యక్రమంలో సల్ల స్వామి, రాజు,లింగం, యాదగిరి, రాజు,స్వామి, అంజి తదితరులు పాల్గొన్నారు.

మూఢనమ్మకాలను నమ్మి ప్రజలు మోసపోవద్దు



నవతెలంగాణ-మద్దూరు

మూఢనమ్మకాలు నమ్మి ప్రజలు మోసపోవద్దని మద్దూరు ఎస్సై షేక్ యూనుస్ అహ్మద్ అలీ అన్నారు. మండలంలోని లద్నూర్ గ్రామంలో పోలీస్ కళాబృందం చేత ప్రజలను చైతన్య పరిచేందుకు కనువిప్పు కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఎస్సై మాట్లాడుతూ ప్రజలు మూఢనమ్మకాలను నమ్మవద్దని, చిన్నచిన్న తగాదాలతో జీవితాలు నాశనం చేసుకోవద్దని సూచించారు. సైబర్ నేరాల పట్ల అప్రమత్తంగా ఉండాలని, గంజాయి ఇతర మత్తు పదార్థాలకు ప్రజలు బానిసలు కావద్దన్నారు. వాహనాలు నడిపే ప్రతి ఒక్కరు డ్రైవింగ్ లైసెన్స్ తీసుకోవాలని ఆయన కోరారు. ఎవరైనా సెల్ ఫోన్ పోయిన వెంటనే పోలీసులను సంప్రదించాలన్నారు. గ్రామాలలో చట్ట వ్యతిరేక కార్యక్రమాలకు ఎవరైనా పాల్పడినట్లయితే వెంటనే 100 కు డయల్ చేయాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో పోలీసులు, సిద్దిపేట కళాబృందం తదితరులు పాల్గొన్నారు

నవ వధువుకు పుస్తెమట్టెలు



నవ తెలంగాణ-గజ్వేల్

గజ్వేల్ 10 వ వార్డ్‌కు చెందిన మంద కవిత వివాహానికి బుధవారం వైశ్య సంఘం నాయకుడు కొండ పోచమ్మ దేవస్థానం మాజీ డైరెక్టర్ గోలి సంతోష్ గుప్త పుస్తె మట్టెలు అందజేశారు. ఈ కార్యక్రమంలో వార్డ్ కౌన్సిలర్ రహీమ్, కిరాణా అసోసియేషన్ అధ్యక్షుడు సిద్ది బిక్షపతి, అత్తెల్లి లక్ష్మయ్య, భద్రయ్య తోట బిక్షపతి, రవీందర్, శివకుమార్, మెట్ రాములు, చాపత్త శ్రీనివాస్ పాల్గొన్నారు.

సీఐకు సైదాకు సన్మానం



నవ తెలంగాణ-గజ్వేల్

గజ్వేల్ పట్టణ సీఐగా ఇటీవల బాధ్యతలు చేపట్టిన బీ.సైదాను స్థానిక పోలీస్ స్టేషన్‌లో బుదవారం జాతీయ యువజన అవార్డు గ్రహీత దేశబోయిని నర్సింహులు ఆధ్వర్యంలో ఘనంగా సన్మానించారు. యువజన సంఘాల నాయకులు కుమ్మరి సంతోష్, గుంటిపల్లి కుమార్, మంతూరి నాగరాజు గౌడ్ స్వామిలతో కలిసి మర్యాదపూర్వకంగా శాలువాతో సన్మానించి పూల మొక్కను అందజేసి శుభాకాంక్షలు తెలిపారు.

ఉచిత పశువైద్య శిబిరాలను వినియోగించుకోవాలి



నవతెలంగాణ-గజ్వేల్

గజ్వేల్ మున్సిపల్ పరిధిలో గుండన్నపల్లి గ్రామంలో పశుగణాభివృద్ధి సంస్థ పశుసంవర్ధక శాఖ వారు సంయుక్తంగా డాక్టర్ జీవిత ఆధ్వర్యంలో ఉచిత పశు వైద్య శిబిరం నిర్వహించారు. ఇందులో భాగంగా 45 పశువులకు కృత్రిమ గర్భధారణ, సాధారణ చికిత్సలు గర్భధారణ పరీక్షలు నిర్వహించారు. డాక్టర్ జీవిత మాట్లాడుతూ ఉచిత పశు వైద్య శిబిరాలను రైతులు ఉపయోగించుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ శిరీష తిరుపతయ్య, వి ఏ మహేందర్, ఓఎస్‌లు శ్రీధర్, చరణ్, శంకర్, ఇఫ్తార్, స్వామి, గోపాలమిత్ర సూపర్వైజర్ భాస్కర్ గౌడ్, గోపాల మిత్రులు ప్రభాకర్, రజనీకాంత్, పాడి రైతులు ప్రజలు పాల్గొన్నారు.

జర్నలిస్టుకు మాజీ ఎంపీపీ పరామర్శ



నవతెలంగాణ-చేర్యాల

ఇటీవల రోడ్డు ప్రమాదంలో గాయపడిన మండల పరిధిలోని ఆకునూరు గ్రామానికి చెందిన సీనియర్ జర్నలిస్ట్ అనుముల నర్సిరెడ్డిని బుధవారం ఆయన నివాసంలో చేర్యాల మాజీ ఎంపీపీ మేడిశెట్టి శ్రీధర్ పరామర్శించారు. ఆరోగ్య పరిస్థితిని అడిగి తెలుసుకొని ఆర్థిక సాయం చేశారు. ఈ కార్యక్రమంలో చేర్యాల వ్యవసాయ మార్కెట్ కమిటీ డైరెక్టర్ తాటికొండ సదానందం, ఎంపీటీసీ సుంకరి శ్రీధర్ గౌడ్, బీఆర్ఎస్ మండల ఉపాధ్యక్షుడు బోయిని రాజు, గ్రామ శాఖ అధ్యక్షుడు పాల బాలరాజు, మాజీ ఎంపిటిసి పల్లె కనకయ్య తదితరులు పాల్గొన్నారు.

అనారోగ్యంతో స్వాతంత్ర్య సమరయోధురాలు మృతి



నవతెలంగాణ-మద్దూరు

మండలంలోని బైరాన్ పల్లి గ్రామానికి చెందిన స్వాతంత్ర్య సమరయోధురాలు వంగపల్లి రాజమ్మ అనారోగ్యంతో బుధవారం మృతి చెందినట్లు గ్రామస్తులు తెలిపారు. నిజాం రజాకార్లతో వంగపల్లి రాజమ్మ వీరోచిత పోరాటం చేశారని వారు తెలిపారు. ఆమె మృతి గ్రామస్తులకు తీరని లోటన్నారు.

నవతెలంగాణ
మెదక్, సంగారెడ్డి, సిద్దిపేట
గురువారం | 08 ఫిబ్రవరి 2024 | www.navatelangana.com

గ్రామాల్లో ప్రత్యేక పారిశుధ్య కార్యక్రమాలు



నవతెలంగాణ-మర్కుక్

ప్రభుత్వ ఆదేశాల మేరకు బుధవారం మండల పరిధిలోని చేబర్తి, పాములపర్తి, ఎర్రవల్లి, అంగడికిష్టాపూర్, కాశిరెడ్డి పల్లి గ్రామాల్లో ప్రత్యేక అధికారులు తహశీల్దారు చంద్రశేఖర రావు, ఎంపీడీవో ప్రవీణ్ కుమార్ ఆధ్వర్యంలో శ్రమదాన నిర్వహించారు. కార్యక్రమంలో తాజా మాజీ సర్పంచులు తిరుమలరెడ్డి, అశోక్, బాగ్య బిక్షపతి, ఉప సర్పంచులు స్వామి, పద్మా నర్సింలు, పంచాయతీ కార్యదర్శులు సిద్దేశ్వర్ , వికాస్,శైలేష్ రేఖా, శృతి, గ్రామస్థులు తదితరులు ఉన్నారు.

కోహెడలో ఘనంగా రమాబాయి జయంతి వేడుకలు

నవతెలంగాణ-కోహెడ



మండల కేంద్రంలోని అంబేద్కర్ చౌరస్తా వద్ద బుధవారం గ్రామస్థుల ఆధ్వర్యంలో రమాబాయి అంబేద్కర్ 126వ జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా నాయకుడు మరాఠి మణిదీప్ మాట్లాడుతూ ప్రజల హక్కుల కోసం అంబేద్కర్ చేసిన పోరాటానికి ఆటంకం కలిగించకుండా అండగా నిలిచిచారన్నారు. ఈ కార్యక్రమంలో బహుజన్ సమాజ్ పార్టీ నాయకులు ఎలగందుల శంకర్, మైల తిరుపతి, వేల్పుల రాజు, వేల్పుల మహేష్‌బాబు, పవన్‌కుమార్, లింగాచారి, పిడిశెట్టి రాజు తదితరులు పాల్గొన్నారు.

పక్కనే ప్రాజెక్టు..చుక్క నీరు లేక కుంట వెలవెల

అధికారుల నిర్లక్ష్యం...ప్రజాప్రతినిధుల అధికార దుర్వినియోగం

నవతెలంగాణ-మర్కుక్





పక్కన కొండ ప్రాజెక్టు నుంచి గోదావరి కాలువ యాదాద్రి భువనగిరి జిల్లాకు నీరు ఉప్పొంగే గంగా లా నిత్యం ప్రవహిస్తుంది. కానీ మర్కుక్ మండలం కాశిరెడ్డి పల్లి గ్రామ శివారులోని హీసంకుంటలోకి చుక్కనీరు రావడం లేదు. అదికారుల నిర్లక్ష్యం, స్థానిక ప్రజాప్రతినిధులు అధికార దుర్వినియోగంతో కుంటలోకి చుక్క నీరు రాకుండా చేశారని గ్రామస్థులు వాపోయారు. కాలువ పక్కనే పురాతన హనుమాన్ దేవాలయం ఉంది. నాటి నుంచి నేటి వరకు ఈ దేవాలయం నుంచి సీతారాముల విగ్రహాలను ఊరేగింపుగా గ్రామంలోకి తీసుకెళ్లారన్నారు. కాని ప్రస్తుతం సదరు కాంట్రాక్టారు తప్పిదం వల్ల దేవాలయానికి అడ్డంగా కల్వర్టు నిర్మించటంతో దారిలేకుండ పోయిందని గ్రామస్థులు వాపోయారు.గ్రామంలో హిసంకుంట పక్కనే వున్న కాలువ నిండి వున్న కుంటలోకి నీరు వదలకుండా తూం ఏర్పాటు చేయకపోవటంలో అంతర్యమేమిటని గ్రామస్తులు ప్రశ్నిస్తున్నారు. కుంటలోకి వర్షాకాలంలో వర్షం నీరు సమృద్దిగా వచ్చి చేరెందని, ప్రాజెక్టు కాలువను కుంటకు అండగా నిర్మించటంతో ఆ నీళ్ళు రాకుండాపోయి కుంట ఎండి పోయిందని గ్రామస్థులు అందోళన వ్యక్తం చేశారు. సంబందిత అదికారులు చర్యలు తీసుకుని సమస్యలను పరిష్కరించారని గ్రామస్థులు కోరుతున్నారు..

అక్రమంగా ఇసుక రవాణా చేస్తున్న వాహనాల పట్టివేత



నవతెలంగాణ-కోహెడ

మండలంలోని బస్వాపూర్ గ్రామ శివారులో అక్రమంగా ఇసుక అక్రమ రవాణా చేస్తున్న మూడు ట్రాక్టర్‌లను హుస్నాబాద్ సీఐ ఎర్రల కిరణ్, ఎస్సై తిరుపతి నమ్మదగిన సమాచారం మేరకు పట్టుకున్నట్లు తెలిపారు. ఈ సందర్భంగా సీఐ మాట్లాడుతూ ఎలాంటి ప్రభుత్వ అనుమతి లేకుండా బుధవారం అక్రమంగా ట్రాక్టర్లలో ఇసుక రవాణా చేస్తున్న వారిపై కేసు నమోదు చేసినట్లు తెలిపారు. పోలీస్ కమిషనర్ ఆదేశాల మేరకు జిల్లాలో ఎక్కడైనా ప్రభుత్వ అనుమతి లేకుండా ఇసుక, పీడీఎస్ బియ్యం అక్రమ రవాణా చేసినా, నిల్వ ఉంచినా చట్టరీత్యా కేసులు నమోదు చేసి చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. పేకాట, జూదం, గంజాయి ఇతర మత్తు పదార్థాలు విక్రయించిన, కలిగి ఉన్న చట్టవ్యతిరేక కార్యక్రమాలపై పటిష్టమైన నిఘా ఏర్పాటు చేసినట్లు తెలిపారు. అనుమానస్పదంగా ఎవరైనా కనిపిస్తే డయల్ 100, స్థానిక పోలీసులకు సమాచారం అందించాలని సూచించారు. అలాగే సమాచారం అందించిన వారి పేర్లను గోప్యంగా ఉంచుతామని తెలిపారు.

బస్ స్టేషన్ నిర్మాణాన్ని పరిశీలించిన ఆర్టీసీ ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్



నవతెలంగాణ-ప్రజ్ఞాపూర్

తెలంగాణ రాష్ట్ర రోడ్ రవాణా సంస్థ ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ పురుషోత్తం నాయక్ గజ్వేల్ ప్రజ్ఞాపూర్ ఆర్టీసీ బస్ డిపోను ఆకస్మికంగా తనిఖీ చేశారు. బుధవారం డిపోలో పలు రికార్డులను ఆయన పరిశీలించారు ఈ సందర్భంగా విలేకరులతో మాట్లాడుతూ రెగ్యులర్ తనిఖీలో భాగంగా గజ్వేల్ ప్రజ్ఞాపూర్ ఆర్టీసీ డిపోలు తనిఖీ చేశామన్నారు. అంతేకాకుండా నూతనంగా నిర్మిస్తున్న బస్సు బే, ప్రజ్ఞాపూర్ బస్సు స్టేషన్లను పరిశీలించామన్నారు. గజ్వేల్ ప్రజ్ఞాపూర్ డిపో నవంబర్-2023 వరకు రూ. 90 లక్షల లాభాల్లో ఉందన్నారు. ఈ సందర్భంగా డిపో మేనేజర్‌తో సహా సిబ్బందిని అభినందించమన్నారు. మహాలక్ష్మి పథకం వచ్చాక కండక్టర్, డ్రైవర్ ఒత్తిడిలో పని చేస్తున్నారన్నారు. గజ్వేల్ ప్రజ్ఞాపూర్ డిపోని జోన్‌లోనే 5వ స్థానంలో నిలిపినందుకు వారి శ్రమను కొనియాడారు. డిపో పరిధిలోని ప్రయాణికులకు అనుగుణంగా బస్సులు పెంచేందుకు తగిన సూచనలు ఇచ్చామన్నారు. ఈ కార్యక్రమంలో డిపో మేనేజర్ బి.సురేఖ, ఎస్‌టిఐ కనకలక్ష్మి, సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

పల్లెల్లో స్పెషల్ డ్రైవ్

జిల్లాలో 8 రోజుల పాటు పారిశుధ్య పనులు
పర్యవేక్షిస్తున్న ప్రత్యేకాధికారులు



నవతెలంగాణ-మెదక్

పల్లెల్లో ప్రజా ప్రతినిదులు పాలన ముగియడంతో ప్రత్యేకాధికారుల పాలన మొదలైంది. గ్రామాల్లో సర్పంచులు, వార్డు సభ్యులుగా పనిచేసిన నాయకుల ఐదేళ్ల నిర్ణీత సమయం పూర్తికావడంతో పల్లె పగ్గాలు అధికారుల చేతికి వచ్చాయి. మెదక్ జిల్లాలో 21 మండలాలు, 469 గ్రామ పంచాయతీలు ఉన్నాయి. గ్రామాల్లో పంచాయతీ పాలకవర్గాల పదవీకాలం ముగియడంతో ప్రభుత్వం ప్రత్యామ్నాయ ఏర్పాట్లు చేపట్టింది. ఇందులో భాగంగానే పల్లె పాలన బాధ్యతలను ప్రత్యేక అధికారులకు అప్పగించింది. నియోజవర్గం స్థాయిలో జిల్లా అధికారులు, మండల స్థాయిలో పలు గ్రామాలను తహశీల్దార్లు, ఎంపీడీవోలు, ఎంఈవోలు, ఏవోలు, ఎంపివోలకు బాధ్యతలను అప్పగించారు.

ఎనిమిది రోజుల పాటు స్పెషల్ డ్రైవ్

నూతనంగా అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వ ఆదేశాల మేరకు పారిశుధ్యం పై నియోజకవర్గ ప్రత్యేక అధికారులు స్పెషల్ డ్రైవ్ చేపట్టారు. ఈ నెల 7 నుంచి 14 తేదీ వరకు 8 రోజులు పాటు పల్లెల్లో పారిశుధ్యంపై స్పెషల్ డ్రైవ్ నిర్వహించనున్నారు. గ్రామాల్లో ప్రతి రోజు రహదారులు శుభ్రం చేయడం, రోడ్లపై ఉన్న గుంతలను పూడ్చి వేయడం, మురికి కాలువలో నీరు నిలవకుండా శుభ్రం చేయడం, చెత్తను పిచ్చి మొక్కలను తొలగించడం, పబ్లిక్ ప్రదేశాలు, స్కూల్, అంగన్వాడి హెల్త్ సెంటర్స్, మార్కెట్ ప్రాంతాలు బస్ షెల్టర్స్ శుభ్రంగా ఉంచడం, పాడుబడ్డ పాత భవనాలు గుర్తించడం, నీరు నిలవకుండా చూడడంతో పాటు నిలిచిన చోట వాటర్ బాల్స్, దోమలు వృద్ధి చెందకుండా యాంటీ లార్వాలు వదలాలి. ఎప్పటికప్పుడు ఫాగింగ్ చేయాలి. తాగునీటి పైపులు లీకేజీ ఉంటే వెంటనే మరమ్మతులు చేపట్టాలి. ఇందులో భాగంగా బుధవారం జిల్లాలోని టేక్మాల్ మండలం కేంద్రంలో అందోల్ నియోజకవర్గ ప్రత్యేక అధికారి డీపీఓ సాయిబాబా, తూప్రాన్ మండలం యావపూర్ గ్రామంలో గజ్వేల్ నియోజకవర్గ ప్రత్యేక అధికారి జిల్లా పరిషత్ సీఈవో శైలేష్, కొల్చారం మండల కేంద్రంలో నర్సాపూర్ నియోజకవర్గ ప్రత్యేక అధికారి డిఆర్డిఓ శ్రీనివాస్, మెదక్ మండలం మంబోజిపల్లి గ్రామంలో మెదక్ నియోజకవర్గ ప్రత్యేక అధికారి ఏడి మైనింగ్, జియాలజీ అధికారి జయరాజ్‌లు పాల్గొన్నారు.

మల్లన్న ఆలయ ఏఈవోగా బుద్ది శ్రీనివాస్

నవతెలంగాణ - కొమురవెల్లి



ఆలయంలో ఏఈవోగా బుద్ధి శ్రీనివాస్ బుధవారం విధులలో చేరారు. కొమురవెల్లిలో ఏఈవోగా విధులు నిర్వహించిన వైరాగ్యం అంజయ్య ఇటీవల కొండగట్టు అంజనేయస్వామి ఆలయానికి బదిలి కాగా, అక్కడ విధులు నిర్వహిస్తున్న బుద్ధి శ్రీనివాస్ కొమురవెల్లి ఏఈవోగా విధుల్లో చేరారు.

మృతుని కుటుంబానికి ఆర్థిక సహాయం

నవతెలంగాణ -నంగునూరు

నంగునూరు మండలం ఘణపురం గ్రామానికి చెందిన యదవ సంఘం నాయకులు బండి వెంకటయ్య రెండు రోజుల క్రితం మరణించారు. విషయం తెలుసుకున్న శ్రీ కృష్ణ యాదవ సంఘం పంక్షన్ హల్ అధ్యక్షులు గందం రాజు మృతుని కుటుంబాన్ని పరామర్శించారు. శ్రీ కృష్ణ యదవ సంఘం పంక్షన్ హాల్ తరుపున ఐదు వేల ఆర్థిక సహాయం అందజేశారు.ఈ కార్యక్రమంలో నంగునూరు మండల యదవ సంఘం అధ్యక్షులు వడితం కిరణ్ కుమార్ యాదవ్, మాజీ అధ్యక్షులు గుండెల్లి రాజయ్య యాదవ్, శ్రీకృష్ణ యాదవ సంఘం పంక్షన్ డైరెక్టర్లు పరమాండ్ల రవి, బొగ్గు యాదగిరి, బైరి శ్రీదర్, యాదవ సంఘం జిల్లా కార్యదర్శి బోల్ల తిరుపతి, యాదవ సంఘం నాయకులు చెలికాని మల్లేశం పరమండ్ల మల్లేశం, ఉల్లి చిన్న మల్లయ్య, యాదవ సంఘం నాయకులు బండి తిరుపతి, బండి రాములు, బండి బాల్రాజు, బండి చిన్న తిరుపతి తదితరులు పాల్గొన్నారు.

హమాలీ వెల్ఫేర్ బోర్డు సాధనకై ఐక్యంగా పోరాడుదాం

బంద్ ను జయప్రదం చేద్దాం
సీఐటీయూ జిల్లా కమిటీ సభ్యులు అమ్ముల బాలనర్సయ్య

నవతెలంగాణ-కొండపాక



కేంద్ర బిజెపి ప్రభుత్వ కార్పొరేట్ మతతత్వ,కార్మికుల విధానాలను వ్యతిరేకిస్తూ మోడీ ప్రభుత్వ వైఫల్యాలపై బుధవారం రోజు మాత్ పల్లి, తిప్పారం తిమ్మారెడ్డిపల్లి గ్రామాలలో ఇంటింటికి వెళ్లి కరపత్రం పంపిణీ చేశారు. ఫిబ్రవరి 16న దేశవ్యాప్త కార్మికుల సమ్మె-గ్రామీణ భారత్ బంద్ ను జయప్రదం చేయాలని సిఐటియు, రైతు,వ్యవసాయ కార్మిక సంఘాల నాయకులు కోరారు. ఈ సంద్భంగా సిఐటియు జిల్లా కమిటీ సభ్యులు అమ్ముల బాలనర్సయ్య మాట్లాడుతూ కేంద్ర బిజెపి ప్రభుత్వం అధికారానికొచ్చి 10సం.లు పూర్తయిన కార్మికవర్గ, రైతాంగ, వ్యవసాయ కార్మికుల, ప్రజల సమస్యలు పరిష్కరించడంలో పూర్తిగా విఫలమైందన్నారు. కార్మికులకు,రైతులకు ఇచ్చిన హామీలు చేయకపోగా కార్మికవర్గం దశాబ్దాల పోరాట ఫలితంగా సాధించుకున్న 44 కార్మిక చట్టాలను రద్దు చేసి కార్మిక వ్యతిరేక 4 లేబర్ కోడ్స్ తీసుకొచ్చేందుకు యత్నిస్తున్నారన్నారు. వామపక్ష పార్టీల పోరాటల ఫలితంగా వచ్చిన గ్రామీణ ఉపాధి హామీ పథకాన్ని ఎత్తివేయాలని బీజేపీ ప్రభుత్వం కుట్రలు చేస్తుందని మండిపడ్డారు. ఫిబ్రవరి 16న జరుగుతున్న దేశవ్యాప్త కార్మికుల సమ్మె-గ్రామీణ భారత్ బంద్ లో రైతులు,వ్యవసాయ కార్మికులు,కార్మికులు లక్షలాదిగా పాల్గొనాలని కోరారు. ఈ కార్యక్రమంలో సీఐటీయూ నాయకులు మర్కుకు పోశయ్య, భోగి సాయికుమార్, ఫొటోల నరహరి, బొల్లం ఆమ్మార్రి, ముద్దపురం ఎల్లయ్య, అశోక్, కృష్ణ, లక్ష్మణ్, లక్ష్మి, పుష్ప, అరుణ, అనిత కలవ అంశవ్వ ఉప్పలయ్య కవిత పాల్గొన్నారు.

గంజాయి విక్రయిస్తున్న ఇద్దరు అరెస్టు



నవతెలంగాణ-మద్దూరు

మండలంలోని దూల్మిట్ట గ్రామానికి చెందిన ఇద్దరు వ్యక్తులు గంజాయి సేవిస్తూ అమ్మేందుకు ప్రయత్నిస్తుండగా వారిని అరెస్టు చేసినట్లు చేర్యాల సిఐ లక్కపురం శ్రీను తెలిపారు. బుధవారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ దూల్మిట్ట గ్రామానికి చెందిన చిలుక ఉదయ్ కుమార్, బోయిని భానులు గంజాయికి బానిసలై హైదరాబాదు నుంచి తీసుకొని వచ్చి గంజాయి సేవిస్తూ అమ్మేందుకు ప్రయత్నిస్తుండగా జగ్గనకుంట వద్ద అదుపులోకి తీసుకున్నామని తెలిపారు. మద్దూరు ఎస్సై షేక్ యూనుస్ అహ్మద్ అలీ, సిద్దిపేట టాస్క్ ఫోర్స్ పోలీసులతో కలిసి నిందితులను పట్టుకున్నట్లు తెలిపారు. నిందితుల వద్ద నుంచి నాలుగు ప్యాకెట్ల.15 గ్రాముల గంజాయి, సిగరెట్ గా తయారు చేసే పేపర్, పైప్‌తో ఉన్న ఒక బాటిల్, రెండు మొబైల్ ఫోన్లు, ఒక స్కూటీలను సీజ్ చేసినట్లు ఆయన తెలిపారు. గంజాయి విక్రయిస్తూ పట్టుబడిన వారిలో ముగ్గురు వ్యక్తులు ఉన్నారని, వారిలో ఒకరు మైనర్ ఉన్నారని అని తెలిపారు. చిలుక ఉదయ్ కుమార్ గతంలోనే గంజాయి కేసులో ఉన్నారని తెలిపారు. తల్లిదండ్రులు పిల్లల మీద నిఘా పెట్టాలని కోరారు. గంజాయి నిర్మూలించేందుకు ప్రజలు సహకరించాలని సీఐ కోరారు. గ్రామాలలో ఎవరైనా గంజాయి విక్రయించినట్లయితే వెంటనే పోలీసులకు సమాచారం అందించాలని, సమాచారం అందించిన వారి పేర్లు గోప్యంగా ఉంచుతామన్నారు. గంజాయి పట్టుకున్న మద్దూరు ఎస్సై షేక్ యూనుస్ అహ్మద్ అలీ, టాస్క్ ఫోర్స్ పోలీసులను సీఐ శ్రీను అభినందించారు.

మాజీ సర్పంచి భర్తపై గుర్తుతెలియని వ్యక్తుల దాడి

వెంకట్ రెడ్డికి తీవ్ర గాయాలు
యశోద ఆసుపత్రిలో పరామర్శించిన మాజీ మంత్రి హరీష్ రావు

నవతెలంగాణ -నంగునూరు



గుర్తుతెలియని వ్యక్తులు దాడి చేసిన సంఘటనలో మాజీ సర్పంచ్ భర్తకు తీవ్ర గాయాలైన సంఘటన నంగునూరు మండలం వెంకటాపూర్ గ్రామంలో జరిగింది. గ్రామస్తుల, కుటుంబ సభ్యుల కథనం ప్రకారం వివరాలు ఇలా ఉన్నాయి. నంగునూరు మండలం వెంకటాపూర్ గ్రామానికి చెందిన పాలమాకుల సొసైటీ చైర్మన్ ఎల్లంకి మహిపాల్ రెడ్డి, సోదరుడు గ్రామ మాజీ సర్పంచ్ గీత భర్త వెంకటరెడ్డి గత శనివారం రాత్రి కోనాయిపల్లి నుంచి వెంకటాపూర్ గ్రామానికి వస్తున్న క్రమంలో మార్గమధ్యలో గుర్తు తెలియని వ్యక్తులు దాడి చేశారు. దీంతో స్పృహ కోల్పోయిన వెంకటరెడ్డి రాత్రి నుంచి తెల్లారి వరకు రోడ్డుపైనే పడి ఉన్నాడు. గ్రామానికి చెందిన రైతులు బావుల వద్దకు ఉదయాన్నే పోతుండగా వెంకట్ రెడ్డిని గుర్తించి కుటుంబ సభ్యులకు, 108 కు వెంటనే సమాచారం అందించి సిద్దిపేట ఆసుపత్రికి తరలించారు. పరిస్థితి విషమించడంతో అదే రోజు హైదరాబాదులోని యశోద ఆసుపత్రికి తరలించి మెరుగైన చికిత్స చేయిస్తున్నారు. నంగునూరు పెద్దవాగు నుంచి అక్రమంగా ఇసుక తరలిస్తున్న ట్రాక్టర్లు గ్రామం నుంచి అతివేగంగా పోతున్న క్రమంలో వారిని నెమ్మదిగా వెళ్లాలని వెంకటరెడ్డి సూచించడంతో ఈ క్రమంలో మాట మాట పెరిగి ఈ దాడికి పాల్పడవచ్చని కుటుంబ సభ్యులు ఆరోపించారు. ఈ విషయంపై కుటుంబ సభ్యులు రాజగోపాల్ పేట పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేయగా దాడికి సంబంధించిన విషయాన్ని పోలీసులు విచారణ చేపట్టారు.

మాజీ మంత్రి హరీష్ రావు పరామర్శ

గుర్తుతెలియని వ్యక్తుల దాడిలో తీవ్ర గాయాలైన వెంకటాపూర్ మాజీ సర్పంచ్ గీత భర్త వెంకటరెడ్డిని హైదరాబాదులోని యశోద ఆసుపత్రిలో మాజీ మంత్రి హరీష్ రావు పరామర్శించారు. గాయాలకు గల కారణాలను కుటుంబ సభ్యులను అడిగి తెలుసుకున్నాడు. మెరుగైన వైద్యం వెంకటరెడ్డికి అందించాలని వైద్యులకు సూచించారు. ఆయన వెంట పాలమాకుల సొసైటీ చైర్మన్ ఎల్లంకి మైపాల్ రెడ్డి, వైద్యులు ఉన్నారు.

ప్రజలకు సమస్యలు లేకుండా ప్రత్యేక చొరవ చూపాలి

అడిషనల్ కలెక్టర్ గరీమ అగర్వాల్

నవతెలంగాణ-హుస్నాబాద్ రూరల్



గ్రామాలలో ప్రజలకు సమస్యలు తలెత్తకుండా ప్రత్యేక అధికారులు ప్రత్యేక చొరవ చూపాలని అడిషనల్ కలెక్టర్ గరీమ అగర్వాల్ అన్నారు. బుధవారం హుస్నాబాద్ మండలంలోని నాగారం, మహ్మదాపూర్ గ్రామాల్లో ప్రత్యేక పారిశుధ్య వారోత్సవాలను నిర్వహించారు. ఈ కార్యక్రమానికి హాజరైన జిల్లా అడిషనల్ కలెక్టర్ గరిమ అగర్వాల్ గ్రామాలలో గ్రామపంచాయతీ కార్యాలయాలను, నర్సరీలను, ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలను పరిశీలించారు. పారిశుధ్య నిర్వహణ పై గ్రామస్తులతో మాట్లాడారు. ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో పదవ తరగతి విద్యార్థులకు గణితం పాఠాలు చెప్పారు. తడి పొడి చెత్త వేరుగా చేసి పారిశుధ్య కార్మికులకు ఇవ్వాలని, దాంతో తయారు చేసే కంపోస్ట్ ఎరువు మొక్కల పెంపకానికి ఉపయోగపడుతుందన్నారు. గ్రామాలలో జరిగే వివాహాది శుభకార్యాలకు ప్లాస్టిక్ పేపర్లు గ్లాసులు వాడే బదులు, స్టీల్ బ్యాంకులో ఉన్న వస్తువులను వినియోగించాలని గ్రామస్తులకు సూచించారు. జాతరలకు వెళుతున్న సమయంలో పేపర్ ప్లేట్లకు బదులు స్టీల్ ప్లేట్లను తీసుకెళ్లాలన్నారు. అందువల్ల చెత్త చెదారం ఎక్కువ కాకుండా ఉంటుందన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ లకావత్ మానస, డిపిఓ, దేవకీదేవి, స్పెషల్ ఆఫీసర్ సరోజ, ఎం పి ఓ సత్యనారాయణ , ఏపిఎం శ్రీనివాస్, ఏపీవో పద్మ, సీసీ లు, గ్రామపంచాయతీ కార్యదర్శులు రాజమ్మ, మాజీ సర్పంచులు బత్తుల సునీత శ్రీనివాస్, మహిళా సంఘాల సభ్యులు పాల్గొన్నారు.

16న జరిగే సమ్మె గ్రామీణ బందును జయప్రదం చేయాలి

నవ తెలంగాణ-కొండపాక



ఫిబ్రవరి 16న నిర్వహించే బందర్‌ను జయపప్రదం చేయాలని సీఐటీయూ ఉమ్మడి మండల కార్యదర్శి అమ్ముల బాల నర్సయ్య కోరారు. అఖిల భారత స్థాయిలో కార్మికుల సమ్మె గ్రామీణ బందుకు పాల్గొంటామని తెలియజేస్తూ ఉమ్మడి కొండపాక మండల ఎంఈఓ శ్రీనివాసరెడ్డి, తహసిల్దార్ కార్యాలయంలో ఆర్ఐకి మధ్యాహ్న భోజన పథక కార్మికుల యూనియన్ సీఐటీయూ ఆధ్వర్యంలో సమ్మె నోటీసు అందజేశారు. ఈ సందర్భంగా బాల నర్సయ్య మాట్లాడుతూ కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం అనుసరిస్తున్న ప్రజా, కార్మిక, రైతు, వ్యవసాయ కూలీల వ్యతిరేక విధానాలకు నిరసనగా సమ్మె నిర్వహిస్తున్నట్లు తెలిపారు. మధ్యాహ్న భోజన కార్మికులకు కనీస వేతనం రూ. 26,000 నిర్ణయించి అమలు చేయాలని, కార్మికులను బానిస తత్వంలోకి నెట్టే 4 లేబర్ కోడ్‌లను రద్దు చేయాలని డిమాండ్ చేశారు. మధ్యాహ్న భోజన నిర్వహణ స్వచ్ఛంద సంస్థలకు ఇచ్చే నిర్ణయం ఉపసంహరించుకోవాలని, ప్రభుత్వం వాటాల అమ్మకం ప్రవేట్ పరం చేయడం ఆపాలన్నారు. స్కీం వర్కర్లకు ప్రభుత్వ ఉద్యోగులుగా గుర్తించి కనీస వేతనం అమలు చేయాలని డిమాండ్ చేశారు. అన్ని రకాల ఆహారవస్తులపై జీఎస్టీ ఉపసంహరించాలని నూతన విద్యా విధానం 2022 చట్టాన్ని రద్దు చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో మధ్యాహ్న భోజన పథక కార్మికులు కృష్ణ ఉప్పలయ్య పుష్ప, అరుణ, కలవ్వ అనిత, అంసవ్వ, తదితరులు పాల్గొన్నారు.

బడ్జెట్‌లో విద్యారంగానికి 30శాతం నిధులు కేటాయించాలి

ఎస్ఎఫ్ఐ జిల్లా ఉపాధ్యక్షులు కొండం సంజీవ్ కుమార్

నవ తెలంగాణ-సిద్దిపేట



కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ప్రవేశపెట్టబోయే వార్షిక బడ్జెట్‌లో విద్యారంగానికి 30శాతం నిధులు కేటాయించాలని ఎస్ఎఫ్ఐ జిల్లా ఉపాధ్యక్షులు కొండం సంజీవ్ కుమార్ కోరారు. కొఠారి కమిషన్ సిఫార్సు చేసిన విధంగా విద్యారంగానికి అధిక నిధులు కేటాయించి ప్రాధాన్యత కల్పించాలని కోరారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడి రెండు నెలలవుతున్నా విద్యారంగం పట్ల చిన్న చూపు చూస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. గత ప్రభుత్వం ప్రతి సంవత్సరం విద్యకు నిధులు తగ్గిస్తూ వస్తుందన్నారు. పది శాతం నుంచి ఆరు శాతానికి బడ్జెట్‌ను తగ్గిస్తూ వస్తుందన్నారు. ఈ ప్రభుత్వం అధికారంలోకి రాకముందు విద్యారంగానికి ఇచ్చిన హామీలను నెరవేర్చాల్సిందిగా డిమాండ్ చేశారు.

ప్రమాదవశాత్తు బిల్డింగ్ పైనుంచి పడి యువతి మృతి

నవతెలంగాణ-కొండపాక

ప్రమాదవశాత్తు బిల్డింగ్ పైనుంచి కింద పడి యువతి మృతి చెందిన సంఘటన బుధవారం సాయంత్రం కొండపాక మండలం దుద్దెడలో జరిగింది. చేర్యాల మండలం గూడెం గ్రామానికి చెందిన లత (22) తన సోదరి గ్రామమైన దుద్దెడకు వచ్చింది. ఆమె బావ కాట కార్తీక్ నిర్మిస్తున్న నిర్మాణ పనుల్లో సహాయం చేస్తుండగా కాలుజారి కింద పడింది. దాంతో ఆమెకు తీవ్ర గాయాలయ్యాయి. వెంటనే సిద్దిపేట ఆస్పత్రికి తరలించగా అప్పటికే మృతి చెందింది. త్రీ టౌన్ పోలీసులు కేసు నమోదు చేసుకున్నారు.

అభివృద్ధి కార్యక్రమాలలో పాల్గొననున్న చెరుకు శ్రీనివాస్ రెడ్డి

నవతెలంగాణ-తొగుట

మండలంలో వివిధ అభివృద్ధి కార్యక్రమాలలో గురువారం చేపట్టే అభివృద్ధి కార్యక్రమాలలో దుబ్బాక నియోజకవర్గ ఇంచార్జ్ చెరుకు శ్రీనివాస్ రెడ్డి పాల్గొంటారని ఎంపీపీ గాంధారి లతా నరేందర్ రెడ్డి తెలిపారు. గురువారం ఉదయం 8 గంటలకు జప్తి లింగారెడ్డిపల్లి మల్లన్న స్వామి దేవాలయం వద్ద ప్రారంభమై మండలంలోని వివిధ గ్రామాల్లో కొనసాగుతూ చివరగా ఘన్‌పూర్ గ్రామంతో కార్యక్రమం ముగుస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో అధికారులు, ప్రజా ప్రతినిధులు, నాయకులు, కార్యకర్తలు పాల్గొని విజయవంతం చేయాలని కోరారు. కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షుడు అక్కం స్వామి, మాజీ ఎంపీపీ గంట రేణుక రవీందర్, మాజీ వైస్ ఎంపీపీ మహి పాల్ రెడ్డి, ఎల్లారెడ్డిపేట మాజీ సర్పంచ్ నర్సింలు గౌడ్, జిల్లా నాయకులు భూస నిరంజన్ రెడ్డి, యెన్నం భూపాల్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

పెండింగ్ చలాన్లకు వారం రోజుల గడువు

వాహనదారులు రాష్ట్ర ప్రభుత్వ రాయితీని సద్వినియోగం చేసుకోవాలి.
గజ్వేల్ ఏసీపీ ఎం.రమేష్



నవతెలంగాణ-ప్రజ్ఞాపూర్ : రాష్ట్ర ప్రభుత్వం పెండింగ్ చాలాన్లపై ఇస్తున్న రాయితీని వాహనదారులు సద్వినియోగం చేసుకోవాలని గజ్వేల్ ఏసిపి మడత రమేష్ అన్నారు. బుధవారం ఆయన విలేకరులతో మాట్లాడారు. రాష్ట్ర ప్రభుత్వం పెండింగ్ చాలాన్లపై రాయితీ ఇస్తుందన్నారు. రాయితీ ఈ నెల 15 వరకు పొడిగించారన్నారు. 15వ తేదీ తర్వాత స్పెషల్ డ్రైవ్ నిర్వహించి, చాలన్ పెండింగ్ ఉన్న వాహనదారులను గుర్తించి మొత్తం డబ్బులు కట్టించడం జరుగుతుందన్నారు. ప్రభుత్వం ఇచ్చిన ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఈ చాలన్ వెబ్ సైట్ లో పూర్తి వివరాలు తెలుసుకోవచ్చని తెలిపారు. ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకుని, వాహనాలపై ఎలాంటి జరిమానా లేకుండా చూసుకోవాలని సూచించారు.

రోడ్డు ప్రమాదాల నివారణకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలి

రోడ్డు, ట్రాఫిక్ నిబంధనలు పాటించాలి
ఎస్ఐ దామోదర్, మోటార్ వెహికల్ ఇన్స్పెక్టర్ కవిత



నవతెలంగాణ-చేర్యాల

రోడ్డు ప్రమాదాల నివారణకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలని చేర్యాల ఎస్ఐ ఓడాటి దామోదర్, మోటార్ వెహికల్ ఇన్స్పెక్టర్ కవిత కోరారు. రోడ్డు భద్రత మాసోత్సవాల సందర్భంగా బుధవారం చేర్యాల పట్టణ కేంద్రంలోని మోటార్ వెహికల్ కార్యాలయం ఆవరణలో ప్రజలకు, వ్యాపారస్తులకు, ప్రయాణికులకు, వాహనదారులకు మైనర్ డ్రైవింగ్, ట్రాఫిక్, రోడ్డు నిబంధనల గురించి అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా వార్ను మాట్లాడుతూ మైనర్ డ్రైవింగ్ ప్రమాదకరం, చట్ట ప్రకారం నేరమని,రోడ్డు, ట్రాఫిక్ నిబంధనలు పాటించి వాహనాలు నడిపి క్షేమంగా గమ్యస్థానాలకు చేరుకోవాలని సూచించారు. పోలీస్ కమిషనర్ ఆదేశాల మేరకు ప్రజలకు, చుట్టుపక్కల ఉన్న వ్యాపారస్తులకు ట్రాఫిక్ నిబంధనలు రోడ్డు నిబంధనలు గురించి తెలిపారు. మద్యం సేవించి వాహనాలు నడపవద్దని,వాహనదారులు తప్పకుండా హెల్మెట్ ధరించాలని కోరారు. రోడ్లకు ఇరువైపులా ఏర్పాటు చేసిన సైనింగ్ బోర్డ్స్ సూచనలు, సలహాలు పాటిస్తూ సేఫ్టీ గా డ్రైవింగ్ చేసి క్షేమంగా గమ్యస్థానాలకు చేరుకోవాలని సూచించారు. కారు నడిపేటప్పుడు సీటు బెల్టు పెట్టుకోవాలని సూచించారు. రోడ్డు ప్రమాదాల నివారణ గురించి ప్రతి సంవత్సరం భద్రత వారోత్సవాలు ద్వారా ప్రజలకు అవగాహన కల్పించడం జరుగుతుందని తెలిపారు. ప్రజలలో మార్పు వచ్చినప్పుడు మాత్రమే రోడ్డు ప్రమాదాలు తగ్గుతాయని తెలిపారు. రోజురోజుకు వాహనాల రద్దీ పెరుగుతుందని, దాన్ని దృష్టిలో ఉంచుకొని సేఫ్టీ సెక్యూరిటీగా డ్రైవింగ్ చేయాలని సూచించారు. రాంగ్ రూట్లో ఎట్టి పరిస్థితుల్లో వాహనం నడపవద్దని తెలిపారు. పార్కింగ్ ప్రదేశాలలో వాహనాలు పార్కు చేసుకోవాలని, రోడ్డుకు అడ్డదిడ్డంగా వాహనాలు పార్కు చేయవద్దని తెలిపారు.జరిమానా ఫైన్లు వేయడం మా అభిమతం కాదని ప్రమాదాల నివారణ గురించి రోడ్డు నిబంధనలు ట్రాఫిక్ నిబంధనలు పాటించని వారిపై మాత్రమే జరిమానాలు విధించడం జరుగుతుందని తెలిపారు. ప్రతి వాహనదారుడు రోడ్డు నిబంధనలు ట్రాఫిక్ నిబంధనలు పాటించాలని సూచించారు.ఈ కార్యక్రమంలో ఏఎస్ఐ నవీన్ కుమార్, పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.